VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శనివారం 08.08.2026

సంపుటి : 09 సంచిక : 60 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com




## ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట

- లీకేజీలను అరికట్టే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య మరింత సమన్వయం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో ప్రముఖ భారత ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ భేటీ

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై ప్రభుత్వ నిఘా!

- ఫీజుల వివరాల ప్రకటనపై విద్యాశాఖ సంచలన ఆదేశాలు
- నోటీసు బోర్డు, వెబ్‌సైట్, పోర్టల్‌లో ఫీజుల పట్టిక నమోదు
- ఫీజు వివరాలు బహిర్గతం చేయని స్కూళ్లకు షోకాజ్ నోటీసులు
- యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- 12 వేల ప్రైవేట్ బడుల్లో ఏటా పెరుగుతున్న ఫీజులు
- యాజమాన్యాల దోపిడీకి చెక్ పెట్టేలా చట్టం తెచ్చే ఆలోచన





**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న భారీ ఫీజుల వ్యవహారంలో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకురావడానికి ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్య ఫీజుల బాదుడుకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా పాఠశాల విద్యాశాఖ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. రాబోయే 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతి తరగతికి ఎంత ఫీజు నిర్ణయించారో ఆ వివరాలను ప్రైవేట్ స్కూళ్ల నోటీసు బోర్డులు, ఆయా పాఠశాలల సొంత వెబ్‌సైట్‌లతో పాటు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారిక పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.పాఠశాలల యాజమాన్యాలు ఫీజులను ఏ ప్రాతిపదికన నిర్ణయించాయనే విషయాలను స్పష్టంగా వివరించాల్సి ఉంటుంది.

▶ మిగతా 2లో

# భారతీయ ఆత్మకు ప్రతిరూపం చేనేత

- సాగు తరువాత స్థానం చేనేతదే
- 'లోకల్ ఫర్ వోకల్' తో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు మోదీ కృషి
- దేశంలో అతిపెద్ద కుటీర పరిశ్రమ చేనేత
- దాదాపు 10 కోట్ల మంది చేనేత రంగంపై ఆధారపడ్డారు
- భారతీయ చరిత్ర, సంస్కృతి, కళాత్మకకు ప్రతిరూపం



- జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిన ఘనత మోదీదే
- అగ్గిపెట్టెలో చీర ఇమిడేలా చేసిన ఘనత ఉమ్మడి కరీంనగర్ దే

# వర్షాల కోసం సర్కార్ వరుణ యాగం!

- ఆగస్ట్ 10న యాగం చేపట్టాలని సీఎం రేవంత్ నిర్ణయం
- నాగార్జునసాగర్ విజయ విహార్ ప్రాంగణంలో యాగం
- దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న క్రతువులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ప్రత్యేక పూజలు
- పూర్ణాహుతి కార్యక్రమంలో నేరుగా



పాల్గొననున్న సీఎం

- క్రతువులో యాదగిరిగుట్ట దేవస్థాన వేద పండితులు

# ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత ఆలయం



- సభ సజావుగా సాగాలి.. ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని మోదీ సూచనలు
- కొత్తగా ఎన్నికైన ఎన్డీఏ లోక్‌సభ ఎంపీలతో ప్రధాని అల్పాహార సమావేశం
- సభలో గందరగోళంతో ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆవేదన

## ఈ నెల 10న నాగార్జున సాగర్‌లో వరుణ యాగం



# సంక్షోభాలను అవకాశాలను మల్చుకోవాలి...

- అప్పుడే పరిశ్రమలు మరింత బలోపేతం అవుతాయి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పాలిమర్ రంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది...
- సమస్యలపై సమగ్ర ప్రతిపాదనలు ఇవ్వండి



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 7:**

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులను సవాళ్లుగా కాకుండా కొత్త అవకాశాలుగా మలుచుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. సంక్షోభ సమయాల్లోనే కొత్త సాంకేతికత, నాణ్యత, ఆవిష్కరణలపై పెట్టుబడులు పెట్టే పరిశ్రమలే భవిష్యత్తులో మార్కెట్‌ను శాసిస్తాయని అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

▶ మిగతా 4లో



# సమాచార భవన్ (FDC) కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 07:**

సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని సమాచార భవన్ (FDC కాంప్లెక్స్) కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీ ముకుంద్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

▶ మిగతా 2లో

# ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1.06 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

- ప్రతి నెల 3.42 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచితంగా ఒక్కొక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 7:**

రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ద్వారా తెలంగాణలోని 3.42 కోట్ల మంది అర్హులైన లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి తెలిపారు. ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ప్రతి అర్హుడికి ప్రతి నెల 6 కిలోల నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందించనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అమలుకు ప్రతి నెల సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డిలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు రాష్ట్రంలోని మిగిలిన 32 జిల్లాల్లోనూ అదే రోజు ఏకకాలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు.

# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం..

- రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి..
- విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి..
- ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి..
- జలసిరి ని రైతులు వినియోగించుకోవాలి..



- పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి..

# సోషల్ మీడియాలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

- ప్రజలను నిత్యం మభ్య పెడుతున్నారు
- కాంగ్రెస్ నేతలు ఎప్పటి కప్పుడు తిప్పికొట్టాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి
- సీఎం రేవంత్‌పై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు



# ఏఐ టెక్నాలజీతో జీఎస్టీ వ్యవస్థలో లోపాలకు అడ్డుకట్ట



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఖజానాకు జీఎస్టీ రాబడులను పెంచుకోవడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించడం, తద్వారా పటిష్టమైన ప్రణాళికను రూపొందించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విస్తృతం చర్చలు జరిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్ డీ బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి గారితో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్ గారు భేటీ అయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడంపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై అరవింద్ సుబ్రమణియన్ తో చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లే దిశగా జీఎస్టీ అధికారులకు ప్రత్యేక ఏఐ ఆధారిత సమాచారంతో ప్రక్రియను సులభతరం చేసే వ్యవస్థను తేనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియతో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా ఉండాలని సీఎం సూచించారు. రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ను మెరుగు పరిచేలా టెక్నాలజీ వాడకం ఉంటోందని సుబ్రమణియన్ వివరించారు.ధానంగా భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రేరా, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతుల దరఖాస్తు దశలోనే నిర్మాణ సామాగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాలు వివరాలను నమోదు చేయాలన్నారు.ఈ డేటా తోపాటు మీసేవా, ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ వివరాలను సైతం సమీకృతం చేస్తే పరిపాలనలో ఉపయోగపడు తుందని సీఎం చెప్పారు.ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, కమర్షియల్ టాక్స్ & ఎక్సైజ్ సెక్రటరీ రఘునందన్ రావు, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న నాగార్జున సాగర్‌లో వరుణ యాగం

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**



రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు నిర్ణయించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు, వేదపండితులు, సిద్ధాంతులు నిర్ణయించిన ముహూర్తం మేరకు ఈ నెల 10న నాగార్జున సాగర్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో వరుణ యాగం నిర్వహించనున్నారు.నాగార్జునసాగర్ డ్యామ్ తీరంలోని విజయవిహార్ ప్రాంగణంలో యాగం నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేదపండితులు, నిర్ణయించిన ముహూర్తంలో యాగ క్రతువులను నిర్వహిస్తారు. కృష్ణా, గోదావరి నదులు, చెరువులు జలకళ సంతరించుకోవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలన్న సంకల్పంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. యాగం అనంతరం మహత్తర పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు.

# ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1.06 కోట్ల స్మార్ట్...

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన ఆహార భద్రతను కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు."స్వతంత్ర భారతదేశంలో అత్యంత సమర్థవంతమైన ఆహార భద్రతా కార్యక్రమాల్లో ఒకటైన ఈ మహత్తర కార్యక్రమంలో చిన్న పాత్ర పోషించడం ఆనందదాయకంగా ఉందన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం రోజున జరిగే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ స్మార్ట్ రేషన్ కార్డులను పొందేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని స్పష్టం చేశారు.

# సమాచార భవన్ (FDC) కార్యాలయంలో ఘనంగా



(మొదటి పేజీ తరువాయి)

అనంతరం జరిగిన ఉత్సవ ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, సాంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, జాయింట్ డైరెక్టర్లు డి. శ్రీనివాస్, కె. వెంకటరమణ, సి.ఐ.ఈ. రాధాకిషన్, డిప్యూటీ డైరెక్టర్లు సి. రాజారెడ్డి, ఆర్.ఐ.ఈ. జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీఓ అధ్యక్షుడు యేలూరి శ్రీనివాసరావు, టీఎన్‌జీవోస్ నాయకులు అనిల్, జితేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై ప్రభుత్వ...

(మొదటి పేజీ తరువాయి)

గవర్నింగ్ బాడీ సభ్యుల సంతకాలతో కూడిన ఆమోద పత్రాలు, నిర్ణయాల కాపీలను విద్యాశాఖ పోర్టల్‌లో పొందుపరచడం తప్పనిసరి చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించి ఫీజుల వివరాలను బహిర్గతం చేయని స్కూళ్లకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు స్పష్టమైన సూచనలు వెళ్లాయి. ఈ నిర్ణయం వల్ల ప్రైవేట్ బడుల ఫీజులపై తల్లిదండ్రులకు పూర్తి స్పష్టత మరియు పారదర్శకత లభిస్తుందని విద్యాశాఖ భావిస్తోంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12,000 వరకు ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయి. వీటిలో మెజారిటీ స్కూళ్లు ప్రతి ఏటా ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు చాలా కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఏటికేడు పెరుగుతున్న ఈ చదువుల భారాన్ని తట్టుకోలేక సాధారణ, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఫీజుల పెంపు ఉండాలని స్పష్టంగా ఉన్నప్పటికీ, కొన్ని మేనేజ్‌మెంట్లు మాత్రం భారీగా చార్జీలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను కలవరానికి గురిచేస్తున్నాయి.ఈ ఫీజుల దందాకు అడ్డుకట్ట వేసి నియంత్రణ తీసుకురావడానికి ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వం రెండేళ్ల క్రితమే భావించింది. అందులో భాగంగానే ప్రైవేట్ స్కూళ్లలో ప్రతి రెండేళ్లకు ఒకసారి గరిష్ఠంగా 8 శాతం మాత్రమే ఫీజు పెంచేలా ప్రతిపాదిస్తూ ఏడాదిన్నర క్రితమే డ్రాఫ్ట్ బిల్లును సిద్ధం చేశారు. ఈ ముసాయిదా బిల్లుపై ప్రజల నుంచి, విద్యావేత్తల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఫిబ్రవరిలోనే ఆదేశించారు. అయితే వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియ ఇంకా ఆశించిన రీతిలో కార్యరూపం దాల్చలేదు.గతంలో ప్రాథమిక తరగతులకు గరిష్ఠంగా రూ.9 వేలు, ఉన్నత తరగతులకు రూ.13 వేల వరకు మాత్రమే ఫీజు వసూలు చేయాలని ప్రభుత్వం పరిమితులు విధించింది.

అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు కోర్టులను ఆశ్రయించాయి. దాంతో సదరు ఫీజు పరిమితి ఉత్తర్వులపై కోర్టులు నిలిపివేత (స్టే) విధించాయి. అప్పటి నుంచి పాఠశాలల ఫీజులను ఆయా మేనేజ్‌మెంట్లే సొంతంగా నిర్ణయించుకునే వెసులుబాటు ఏర్పడింది. ఫీజుల క్రమబద్ధీకరణకు తగిన అధికారాలు కలిగిన ప్రత్యేక కమిటీ ఏదీ లేకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని భావిస్తున్నారు.ఈ సమస్య తీవ్రతను గురించిన ప్రభుత్వం త్వరితగతిన చర్యలకు ఉపక్రమించింది. సీఎం ముఖ్య కార్యదర్శి ఎస్.శ్రీధర్ ఇటీవల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై ఫీజు నియంత్రణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లలో ప్రస్తుతమున్న ఫీజుల వివరాలతో పాటు, ఆయా సంస్థలకు సంబంధించిన సంపూర్ణ డేటాను సేకరించాలని ఆదేశించారు. పాఠశాలల ఆడిట్ నివేదికలను కూడా సమర్పించాలని స్పష్టం చేయడంతో విద్యాశాఖ రంగంలోకి దిగింది. నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలకు సిద్ధమవుతోంది.ప్రస్తుతం సిద్ధం చేసిన ముసాయిదా బిల్లుపై సేకరించిన ప్రజల అభిప్రాయాలను సమీక్షించి, క్యాబినెట్ భేటీలో చర్చించిన అనంతరం శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. అన్ని ప్రక్రియలు వేగవంతంగా పూర్తి చేసి రాబోయే 2027–28 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఫీజు నియంత్రణ చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నారు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తాయని, సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఆడిట్ నివేదికలు, ఫీజుల పట్టికలు ఆన్‌లైన్‌లో ఉంచడం వల్ల బడుల యాజమాన్యాల్లో కూడా జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# భారతీయ ఆత్మకు ప్రతిరూపం చేనేత

- **2 గంటల 50 నిమిషాల్లో ఏకబిగిన అగ్గిపెట్టెలో ఇమిడేలా చీర నేసిన ఘనత మనదే**

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 07:**

''భారతీయ జనతా పార్టీ దృష్టిలో భారతీయ చేనేత రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు. భారతీయ ఆత్మకు ప్రతిరూపం''అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆ ప్రతిరూపానికి ఆచరణగా 'లోకల్ ఫర్ వోకల్' అనే నినాదంతో భారత చేనేత రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులందరికీ బండి సంజయ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.

**ముఖ్యాంశాలు...**

ఈ దేశానికి అన్నం పెట్టే రైతన్న ఎంత ముఖ్యమో, కట్టుబట్టను అందిస్తున్న నేతన్న కూడా అంతే ముఖ్యం. ఒక్క మాటలో చెప్పాలంటే శతాబ్దాల సాంస్కృతిక వారసత్వ సంపదకు ప్రతిబింబం నా నేతన్న. భారతీయ చరిత్ర, సంస్కృతి, కళాత్మకకు ప్రతిరూపం చేనేత. నాకు తెలిసినంత వరకు మన దేశంలో వ్యవసాయం తరువాత రెండో అతిపెద్ద కుటీర పరిశ్రమ ఏదైనా ఉందంటే అది చేనేత రంగంమాత్రమే.ఇంతటి విశిష్టత, గొప్ప చరిత్ర ఉన్న చేనేత రంగాన్ని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించిన మహానాయకుడు, మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. విదేశీ దుస్తులను బహిష్కరిస్తూ స్వదేశీ వస్తువులను మాత్రమే ధరించాలంటూ మహాత్మా గాంధీ 1905 ఆగస్టు 7న ''విదేశీ వస్త్ర బహిష్కరణ– స్వదేశీ ఉత్పత్తుల పునరుద్ధరణ'' ఉద్యమ స్ఫూర్తితో చేనేత రంగానికి చేయూత ఇవ్వాలనే గొప్ప ఆశయంతో మన మోదీ జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రకటించారు. ఎందుకంటే ఆ మహాత్ముడికి నిజమైన వారసత్వ ప్రతీక. భారతీయ సనాతన, సాంస్కృతిక, చేనేత వైభవ ప్రతీక మన మోదీ. దేశవ్యాప్తంగా దాదాపు 10 కోట్ల మంది ఈ చేనేత రంగాన్ని నమ్ముకుని బతుకుతున్నారు. ఇంత గొప్ప చేనేత రంగం గురించి చెప్పాలంటే...నాకు ఒకవైపు ఆనందం కలుగుతోంది. ఇంకోవైపు బాధేస్తోంది. ఆనందం ఏమిటంటే...ఈ దేశంలో చేనేత అంటేనే మన తెలంగాణ, మన సిరిసిల్ల, మన ఉమ్మడి కరీంనగర్ అగ్రభాగాన నిలుస్తోంది. ఇంకా అదృష్టం ఏమిటంటే....అగ్గిపెట్టెలో చీర ఇమిడేలా రకరకాల రంగులతో తయారు చేసిన నల్ల పరంధాములు, నల్ల విజయ్ కుమార్ మన ఉమ్మడి కరీంనగర్ వారసత్వ సంపద కావడం మనందరికీ గర్వకారణం. అంతేకాదు రెండు గంటల 50 నిమిషాల్లో ఏకబిగిన అగ్గిపెట్టెలో ఇమిడే విధంగా మగ్గం పైన చీర తయారీ తయారు చేసి ప్రపంచ రికార్డు సాధించిన మన వెల్ది హరిప్రసాద్ మన సిరిసిల్ల నేతన్న కావడం గల్లా ఎగరేసుకునేంతటి గర్వకారణం.దురదృష్టం ఏమిటంటే... సరైన స్థాయిలో ఉపాధి లేక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న చేనేత కార్మికుల్లో ఎక్కువ మంది మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసులే కావడం నన్ను నిరంతరం కలిచి వేస్తోంది. మువ్వన్నెల జెండా నేసిన చేనేతకు నేడు చేయూత కరువైంది.ఇవన్నీ గమనించిన తరువాతే మన ప్రియతమ ప్రధాని మోదీ...చేనేత రంగాన్ని "వోకల్ ఫర్ లోకల్", "మేక్ ఇన్ ఇండియా" ఉద్యమాలతో అనుసంధానం చేసి దేశవ్యాప్తంగా ప్రచారం చేశారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (NHDP) ద్వారా క్లస్టర్ అభివృద్ధి, ఆధునిక మగ్గాలు, డిజైన్, మార్కెటింగ్, నైపుణ్య శిక్షణకు కేంద్రం సహాయం అందిస్తున్నారు. రా మెటీరియల్ సప్లై స్కీమ్ ద్వారా పత్తి, పట్టు, ఉన్ని నూలును సబ్సిడీతో అందిస్తూ చేనేత కార్మికుల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించారు. హ్యాండ్లూమ్ మార్క్, ఇండియా హ్యాండ్‌మేడ్ ప్రచారం పేరిట దేశవ్యాప్తంగా ఎక్స్‌పోలు నిర్వహించి మార్కెట్ అవకాశాలను విస్తరించారు. సమర్థ్ (SAMARTH) ద్వారా చేనేత, వస్త్ర రంగంలో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. చేనేత రంగంలో ప్రతిభ కనబరిచిన కార్మికులకు సంత్ కబీర్ అవార్డులు, జాతీయ చేనేత అవార్డులు అందిస్తూ గౌరవిస్తున్నారు. ఈ ఏడాది (2026లో) హ్యాండ్లూమ్ హ్యాకథాన్ ప్రారంభించి సాంకేతికత, డిజిటల్ ఆవిష్కరణలను చేనేత రంగంతో అనుసంధానించారు.హ్యాండ్లూమ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసి చేనేత కార్మికుల వార్షిక ఆదాయాన్ని 5 నుండి 6 లక్షల రూపాయలకుకు పెంచే లక్ష్యాన్ని ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (2026–27) జాతీయ హ్యాండ్లూమ్ & హ్యాండీక్రాఫ్ట్స్ ప్రోగ్రామ్, మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ ఇనిషియేటివ్, నేషనల్ ఫైబర్ మిషన్, టెక్స్–ఈకో ఇనిషియేటివ్ వంటి కొత్త కార్యక్రమాలను ప్రకటించారు.భారతీయ జనతా పార్టీ దృష్టిలో ''భారతీయ చేనేత రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు. భారతీయ ఆత్మకు ప్రతిరూపం. ఆ ప్రతిరూపానికి ఆచరణగా 'లోకల్ ఫర్ వోకల్' అనే నినాదంతో భారత చేనేత రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు మోదీ చేస్తున్న ప్రయత్నంలో మీరంతా భాగస్వాములు కావాలని కోరుతున్నా.

జై భారత్... జై జై చేనేత!

ప్రతి ఇంటా చేనేత... ప్రతి హృదయంలో భారతీయత!

# సోషల్ మీడియాలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం


**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 7:**

సోషల్ మీడియా ప్రచారంతో ప్రజలను ఎక్కువకాలం మభ్యపెట్టడం సాధ్యం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, వరుస ఎన్నికల్లో ఎదురైన ఓటములపై బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డిపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెంటనే తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ ప్రచార బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుడిదేనని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో స్పోక్స్‌పర్సన్లను నియమిస్తామని, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతి వారం ఒకసారి మీడియా సమావేశాలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు.పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేందుకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన కృషే ప్రధాన కారణమని చామల పేర్కొన్నారు. తెలంగాణకు సంబంధించిన 200 టీఎంసీల నీటి అంశంపై వాస్తవాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నాణ్యతను పెంచడంతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ, పదో తరగతి పేపర్ల లీక్ ఘటనలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు.సోషల్ మీడియాలో తప్పుడు సమాచారాన్ని గంటల వ్యవధిలోనే సమర్థవంతంగా ఖండించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ మీడియా, పబ్లిసిటీ సెల్ చైర్మన్‌గా తనను నియమించిన ఏఐసీసీ అగ్రనేతలు, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత ఆలయం

- **సభ చరిత్రను చదవాలని.. చర్చలకు సిద్ధమవ్వాలని సూచన**
- **రాష్ట్రాల అభివృద్ధిపైనే దృష్టి పెట్టాలని ఎంపీలకు పిలుపు**
- **అభివృద్ధి పనుల కోసం నేరుగా ప్రధాని కార్యాలయాన్ని సంప్రదించాలని సూచన**
- **ఢిల్లీ రాజకీయ కథనాల్లో చిక్కుకోవద్దని, ప్రతిపక్షంతో సత్సంబంధాలు కొనసాగించాలని హితవు**
- **ప్రతి ఎన్డీఏ ఎంపీకి తాను అండగా ఉంటానని ప్రధాని హామీ**



**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 7:**

పార్లమెంట్ ప్రజాస్వామ్యానికి అత్యున్నత ఆలయమని, సభా కార్యకలాపాలు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా సాగాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్‌లో కొనసాగుతున్న ప్రతిష్టంభన నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన ఎన్ డీఏ లోక్‌సభ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహార సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌లో జరుగుతున్న గందరగోళం వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం దక్కడం లేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇది వారికి అన్యాయమని పేర్కొంటూ, సభ సజావుగా నడవడం అత్యంత ముఖ్యమని చెప్పారు.ఎంపీలు పార్లమెంట్ చరిత్రను అధ్యయనం చేయాలని, అక్కడ ఉన్న చారిత్రక సమాచారాన్ని చర్చలకు సిద్ధమయ్యేందుకు ఉపయోగించుకోవాలని ప్రధాని సూచించారు. తమ తమ రాష్ట్రాల అభివృద్ధిపై దృష్టి సారించాలని, రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని అన్నారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాల కోసం అవసరమైతే నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని (పీఎంవో) సంప్రదించాలని ఎంపీలకు సూచించారు. అలాగే పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.ఇటీవల ఎన్ డీఏ లో చేరిన తృణమూల్ కాంగ్రెస్ తిరుగుబాటు నేతలు, మాజీ శివసేన (ఉద్ధవ్ వర్గం) ఎంపీలను ఉద్దేశించి కూడా ప్రధాని మాట్లాడినట్లు సమాచారం. ఎన్ డీఏ ఒక కుటుంబమని, కూటమిలోని ప్రతి ఎంపీకి సమాన గౌరవం, అవకాశం ఉంటుందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అలాగే ఢిల్లీలో ప్రచారంలో ఉండే రాజకీయ కథనాల్లో చిక్కుకోవద్దని, ప్రతిపక్ష ఎంపీలతో కూడా సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. సమావేశం అనంతరం ప్రధాని ప్రతి ఎంపీతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

# బెంగళూరులో జరిగిన జాతీయ ఓబీసీ 11వ మహాసభలో పాల్గొన్న బీసీ నాయకులు

- **కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయాలి, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

**బెంగుళూరు వెలుతురు ఆగస్టు 07:**

మండల్ కమిషన్ సిఫార్సుల అమలు తేదీని ప్రకటించిన రోజైన ఆగస్టు 7న దేశంలోని ప్రతి రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభలు నిర్వహించాలని నిర్ణయించి,గత పది మహాసభలు దేశంలోని ఏపీ నుండి యూపీ వరకు నిర్వహించుకుంటూ వచ్చామని ఈ సంవత్సరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో నిర్వహిస్తున్నామని జాజుల లింగం గౌడ్ తెలిపారు వారు తెలిపారు.బెంగళూరు యూనివర్సిటీ లోని జ్ఞానజ్యోతి ఆడిటోరియం లో జరిగిన జాతీయ ఓబీసీ 11వ మహాసభలో బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతి జనగణనలో ఎస్సీ ఎస్టీ ల జనాభాను లెక్కిస్తున్నారు కానీ బీసీలను లెక్కిస్తానికి మాత్రం కేంద్ర ప్రభుత్వానికి మనసు ఒప్పడం లేదన్నారు.బీసీ కులగణన చేయాలనీ చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ ఈ సందర్భంగా లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో






బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య బుజ్జ కృష్ణ పానుగంటి విజయ్ బంటు కవిత మల్లికార్జున యాదవ్ మధు యాదవ్ నిద్ర సంపత్ నాయుడు నక్క నాగరాజు అనంతుల సాయి నందగోపాల్ తుపాకుల తుఖారాం , తదితరులు పాల్గొన్నారు.

# ములుగు గడ్డపై కాంగ్రెస్‌కు మరింత బలం.. నూతన కార్యాలయ నిర్మాణానికి మంత్రి సీతక్క చేయూత

- **ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి రూ.5 లక్షల చెక్కు అందజేత**

**ములుగు, వెలుతురు ఆగస్టు 7:**

ములుగు జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ నిర్మాణం కోసం రూ.5 లక్షల చెక్కును అందజేశారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా నూతన పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు మంత్రి సీతక్క ఈ ఆర్థిక సహకారం అందించారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, ప్రజల విశ్వాసాన్ని మరింతగా చూరగొనేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.నూతన కార్యాలయం నిర్మాణానికి మంత్రి సీతక్క అందించిన సహకారం పట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యాలయం ద్వారా పార్టీ కార్యక్రమాలను మరింత



విస్తృతంగా నిర్వహిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లపై బీఆర్ఎస్‌ది రాజకీయ డ్రామా

- **రాజకీయ పబ్బం గడుపుకునేందుకే హంగు ఆర్భాటాలు**
- **నీటి విడుదలపై ముందే హంగామా చేసి క్రెడిట్ కొట్టేయాలనేది బీఆర్ఎస్ ఎత్తుగడ**
- **పదేళ్లు పాలించి ప్రాజెక్టులు పూర్తి చేయని వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు**
- **పాలమూరు ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం.. రైతులు ఆందోళన చెందొద్దు: మంత్రి జూపల్లి**
- **కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను సాధించి తీరుతాం: మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 7:**

ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా, సాగునీటి అధికారుల ప్రణాళిక మేరకే జూరాల, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీటి నిర్వహణ జరుగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత జిల్లాకు నీళ్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందేందుకే ఆ పార్టీ నేతలు ప్రాజెక్టుల వద్ద హంగామా చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు.శుక్రవారం సచివాలయం మీడియా సెంటర్‌లో ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఈఎన్సీ (జనరల్) రమేష్‌బాబు, సీఈ విజయభాస్కర్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా జూరాలతో పాటు ఇతర ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో పెరుగుతోందని, వచ్చిన నీటికి అనుగుణంగా సాగునీటి అధికారులు ప్రణాళిక ప్రకారం విడుదల చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విషయం ముందే తెలిసిన బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల వద్ద హంగామా, ఆర్భాటాలు, డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. అధికారులు నీళ్లు విడుదల చేసిన వెంటనే అది తమ ఒత్తిడితో జరిగిందని ప్రచారం చేసుకోవడానికే ఈ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.పాలమూరు బిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి, పాలమూరు జిల్లా అల్లుడు సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీళ్లు ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమన్నారు. వారి సారధ్యంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్ట్ లను పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు.కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు కాంగ్రెస్ హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టులను పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందన్నారు.కల్వకుర్తి కింద అదనంగా 25 టీఎంసీల నీటిని అందించే ప్రాజెక్టును ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి ఎత్తిపోతల పనులను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పంపులు, మోటార్లు, కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌పై గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ పాలమూరు సాగునీటి ప్రాజెక్టులను ఎందుకు విస్మరించిందని విమర్శించారు. భీమా ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాన్ని కోల్పోయిందన్నారు. జూరాలకు 50 టీఎంసీల వినియోగానికి అవసరమైన రిజర్వాయర్లు, గట్టు, తుమ్మిళ్ల వంటి ప్రాజెక్టులను ఎందుకు నిర్లక్ష్యం చేసిందని ప్రశ్నించారు.తెలంగాణ నీటి హక్కులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం "అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు" ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని మంత్రి ధ్వజమెత్తారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో 811 టీఎంసీల నీటిలో తెలంగాణకు అధిక వాటా సాధించుకునే అవకాశాన్ని వదులుకుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు కేవలం 299 టీఎంసీల హక్కులు కల్పించే పరిస్థితిని తీసుకొచ్చిందన్నారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతోందని, కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులను సాధించి తీరుతామని స్పష్టం చేశారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి తెలిపారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వంద శాతం పూర్తి చేస్తామని చెప్పారు. పాలమూరు బిడ్డ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.అనేక ప్రాజెక్టులకు పరిపాలనా అనుమతులు ఇవ్వకుండా, టెండర్లు పిలవకుండా, పనులు ప్రారంభించకుండా కాలయాపన చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిన వారే




ఇప్పుడు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.ఎల్‌నినో ప్రభావం ఉన్నందున అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు మంత్రి సూచించారు. పంట కొనుగోలు, బోనస్‌పై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమన్నారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్‌కు డెడ్‌లైన్ విధించి అధికారానికి దూరం చేశారని, ఇక ఆ పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. రాజకీయ గప్పాలు చెప్పడం తప్ప పాలన తెలియదని, తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వృథా చేసి రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు.

పాలమూరు జిల్లా రైతులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్యంగా తీసుకుని వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు.

# అమెరికాలోని డల్లాస్‌లో ఘనంగా "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం





**అమెరికా, వెలుతురు, ఆగస్టు 7:**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం, ఫ్రిస్కో నగరంలోని ప్రిజమ్ బార్ అండ్ గ్రిల్ వేదికగా అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత, నంది & గద్దర్ అవార్డుల గ్రహీత డా. పొన్నం రవిచంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. పొన్నం రవిచంద్ర గౌడ్ నిర్మించిన "పూలే" చిత్రానికి సంబంధించిన ట్రైలర్, పాటలను సభలో ఆవిష్కరించి ప్రచారం చేశారు. ఈ చిత్రం ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. దేశంలో మనుషులంతా సమానత్వంతో జీవించాలని ఆకాంక్షించి వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతి, మహిళల హక్కుల కోసం జ్యోతిబా పూలే చేసిన పోరాటం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు రవిచంద్ర తెలిపారు.అనంతరం ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా ప్రమాణాల పెంపు, పరిశోధనలకు ఇస్తున్న ప్రాధాన్యత, అంతర్జాతీయ భాగస్వామ్య కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా అమెరికాలోని ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు), పూర్వ విద్యార్థులు, శాతవాహన విశ్వవిద్యాలయ శ్రేయోభిలాషులు తమ జ్ఞానం, అనుభవం, వనరులు, సహకారంతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడాలని ఉపకులపతి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన, ఆవిష్కరణ అవకాశాలు కల్పించడంలో ఎన్ఆర్ఐల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.డల్లాస్ పరిసర ప్రాంతాల్లోని తెలుగు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, వివిధ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరస్పర ఆలోచనల మార్పిడి, సాహిత్యం, సినిమా, విద్యాభివృద్ధి అంశాలపై చర్చలతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో(South west zone) అధ్యక్షులు గురుదేవ్, ఉపాధ్యక్షులు జస్వీందర్ రంధావా, చైర్మన్ నీరజ్ గుప్తా, ఆదిత్య (Brista House), సునీల్, భాగ్యనగరం వేణు, మన్నెం ప్రసాద్, కాళోజీ టీవీ అధినేత కిరణ్ దాసరి, శ్రీధర్ వేముల, మురళి రామగోని, రమణ, భగీరథ్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల కోసం సర్కార్ వరుణ యాగం!

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురిసి, జలాశయాలన్నీ నిండి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ నెల 10న భారీ ఎత్తున 'వరుణ యాగం' నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ తీరంలో ఉన్న ప్రసిద్ధ విజయ విహార్ ప్రాంగణం వేదికగా ఈ ఆధ్యాత్మిక క్రతువును జరిపేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో, యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అర్చకులు మరియు వేద పండితులు ఖరారు చేసిన సుముహూర్తం ప్రకారం ఈ యాగ కార్యక్రమాలు అత్యంత శాస్త్రోక్తంగా సాగనున్నాయి.ఈ మహత్తర యాగ నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చూసుకోనున్నారు. ఆయన సారథ్యంలోనే యాగ క్రతువులు ప్రారంభం కానున్నాయి. యాగం చివరి రోజైన ఈ నెల 10న సాయంత్రం వేళ జరిగే దివ్య పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొంటారని యాదాద్రి ధర్మకర్తల మండలి చైర్మన్ మన్నె సత్యనారాయణ రెడ్డి (ఎంఎస్ఎన్ రెడ్డి) వెల్లడించారు. కృష్ణా, గోదావరి నదులతో పాటు రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, ప్రధాన రిజర్వాయర్లన్నీ జలకళతో సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ సీఎం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ యాగం ముగింపు ఘట్టమైన పూర్ణాహుతి ఆగస్టు 10న సాయంత్రం 3:20 గంటల నుంచి 3:24 గంటల మధ్య నిర్ణయించిన శుభ ముహూర్తంలో జరగనుంది. ఈ క్రతువులో ముఖ్యమంత్రితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కానున్నారు. యాగ నిర్వహణ కోసం మొత్తం 11 హోమ గుండాలను ఏర్పాటు చేస్తున్నారు. యాదాద్రికి చెందిన ప్రధాన అర్చకులు, వేద పండితులు, సుమారు 108 మంది రుత్వికుల నేతృత్వంలో ఈ మంత్రోచ్చారణలు, హోమాలు కొనసాగుతాయని దేవాదాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఈ ఏడాది తీవ్రంగా వేధిస్తున్న ఎల్‌నినో ప్రభావం పూర్తిగా తొలగిపోయి, రుతుపవనాలు అనుకూలించి వర్షాలు పడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ ఆధ్యాత్మిక నిర్ణయానికి వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల కొన్ని ప్రాజెక్టుల్లోకి నీరు చేరినప్పటికీ, నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి ఇంకా పూర్తిస్థాయి నీటి విడుదల ప్రారంభం కాలేదు. దీనివల్ల ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయం డెడ్ స్టోరేజ్ స్థాయిలోనే ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు నిండి సాగర్‌కు నీరు రావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది.నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 22 లక్షల ఎకరాల విస్తారమైన ఆయకట్టు ఆధారపడి ఉంది. వానాకాలం సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా సాగర్ కింద ఉన్న పంట పొలాలకు సాగునీరు అందే పరిస్థితి లేకపోవడంతో రైతాంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షాలు సమృద్ధిగా కురిసి కృష్ణా నదిలో ప్రవాహాలు పెరిగితే తప్ప ఈ ఆయకట్టుకు నీరు విడుదల చేయడం సాధ్యపడదు. ఈ నేపథ్యంలోనే ప్రకృతి కరుణించి వర్షాలు కురవాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు నిర్ణయించారు.రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా నిర్వహిస్తున్న మొదటి వరుణ యాగం ఇది కావడంతో ప్రజలతో పాటు రాజకీయ, ఆధ్యాత్మిక వర్గాల్లో సర్వత్రా తీవ్ర ఆసక్తి నెలకొంది. గతంలో కూడా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రభుత్వాలు లేదా యాజమాన్యాలు ఇటువంటి యాగాలు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాగం ద్వారా వర్షాలు కురిసి రాష్ట్రానికి మంచి జరుగుతుందని భావిస్తున్నారు.ఈ యాగ ఏర్పాట్లపై యాదాద్రి ధర్మకర్తల మండలి చైర్మన్ మన్నె సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 10న వరుణ యాగం చేపడుతున్నామని స్పష్టం చేశారు. విజయవిహార్ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా అర్చకుల సలహాతో సమస్త ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో సీఎం పూర్ణాహుతి సమర్పిస్తారని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనేది ఈ యాగ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

# చేనేత సమస్యల పరిష్కారానికి సీఎం వద్దకు వెళ్తా: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**చండూరు వెలుతురు ఆగస్టు 07:**

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే, వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించే రంగం చేనేతేనని, అయితే ఆధునిక పరికరాల ప్రభావంతో ఈ వృత్తిపై ఆధారపడి జీవించడం కష్టంగా మారిందని అన్నారు. చేనేత పరిశ్రమను, నేతన్నలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.2009లో చేనేత కార్మికుల ఆత్మహత్యలు చూసి గట్టుప్పల్‌లో ఓ చేనేత కుటుంబానికి సాయం చేశానని గుర్తు చేశారు. అనంతరం చేనేత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖరరెడ్డి ద్వారా చేనేత సహకార సంఘాల రుణమాఫీ చేయించినట్లు తెలిపారు.ప్రస్తుతం 50 ఏళ్లు పూర్తయిన నేతన్నలకు పెన్షన్లు, రుణాల సౌకర్యం, అర్హులందరికీ జియోట్యాగ్‌లు, ఆప్కో ద్వారా చేనేత చీరల విక్రయాల పెంపు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి చేనేత సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.గత ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలు నిర్వహించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారం మిగిల్చినా, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ఎమ్మెల్యే పదవి కిరీటం కాదని, ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత మాత్రమేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాగే తనకు కొండా లక్ష్మణ్ బాపూజి ఎంతో ఆదర్శప్రాయ నాయకుడని, తెలంగాణ ఉద్యమంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో కొండా లక్ష్మణ్ బాపూజి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గానికే తాను ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండడం తన అదృష్టమని అన్నారు.

# ఐడీఓసీ ఆంతాయిపల్లిలో ఘనంగా బోనాల వేడుకలు






**మేడ్చల్ వెలుతురు ఆగస్టు 07:**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం ఆంతాయిపల్లిలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (IDOC) లో తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (TGEJAC) ఆధ్వర్యంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (యూఎల్‌బీ) ఫైయాజ్ అహ్మద్, ఐఏఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజేందర్ రెడ్డి, టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ శ్రీ మారాం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శ్రీ ఏలూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమానికి టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వినోద్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను పరిరక్షించడంలో బోనాల పండుగ విశిష్ట స్థానాన్ని ఆక్రమించిందని, ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని వక్తలు పేర్కొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓఎస్ జిల్లా కార్యదర్శి బి. భరత్ కుమార్, జిల్లా కోశాధికారి శేషసాయి గిరికాంత్, జిల్లా నాయకులు జేమ్స్, రజని, అశ్విని, కొండల్‌రావు, సర్వే ల్యాండ్స్ ఫోరం యాదగిరి, ప్లానింగ్ శాఖ వినయ్, కలెక్టరేట్ యూనియన్ అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి లింగాల అక్షయ్ కుమార్,ఉమ, కిషోర్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు మాణిక్యం, కొండల్‌రావు, నర్సింహ, టీఎన్‌జీఓఎస్ మల్కాజిగిరి యూనిట్ అధ్యక్షురాలు అరుణ, ప్రధాన కార్యదర్శి విలాసిని, వెటర్నరీ ఫోరం నాయకులు వై. రామేశ్వర్ గౌడ్, వెంకటేశం, టీజీఈజేఏసీ అదనపు ప్రధాన కార్యదర్శి, పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, టీజీఈ జేఏసీ సహ చైర్మన్, ఎస్‌టీయూ అధ్యక్షుడు చి. ఆనంద్ రెడ్డి, టీజీఈజేఏసీ ఉపాధ్యక్షుడు, పీఆర్‌టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి, టీజీఓఎస్ జిల్లా నాయకులు డా. ఎ. కురుమూర్తి, శ్రీ సాంబశివరావు, శ్రీమతి ఝాన్సీ రాణి, శ్రీ ఆనంద్ రావు, డి. రవీందర్, ఎ. రమేష్తో పాటు వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షోభాలను అవకాశాలను మల్చుకోవాలి...

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన హిప్లెక్స్–2026 (HIPLEX–Hyderabad International Plastics Expo–2026) ప్లాస్టిక్స్, పాలిమర్స్, ప్రాసెసింగ్ టెక్నాలజీ, యంత్రాల అంతర్జాతీయ ప్రదర్శనను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు.పరిశ్రమల ప్రదర్శనల్లో తనకు యంత్రాలు మాత్రమే కనిపించవని, వాటి వెనుక వేలాది కుటుంబాల జీవనోపాధి, దేశాభివృద్ధికి కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తల సంకల్పం, యువత భవిష్యత్తు కనిపిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా పెట్టుబడులు, విస్తరణ, ఆవిష్కరణలను కొనసాగిస్తున్న పరిశ్రమల ఆత్మవిశ్వాసమే భారతదేశ బలమని అన్నారు.

పాలిమర్ రంగం దేశ తయారీ రంగానికి వెన్నెముక

ప్లాస్టిక్స్, పాలిమర్ పరిశ్రమ దేశ తయారీ రంగంలో అత్యంత కీలకమైందని మంత్రి తెలిపారు. గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, వైద్యరంగం, ఔషధ తయారీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆహార ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల రంగాలకు అవసరమైన ముడి పదార్థాలను ఈ రంగమే అందిస్తోందన్నారు.

దేశవ్యాప్తంగా ఈ పరిశ్రమ ద్వారా 50 లక్షల మందికి ప్రత్యక్షంగా, కోటికి పైగా మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని, తెలంగాణలోనే సుమారు రెండు లక్షల మంది జీవనోపాధి ఈ రంగంపై ఆధారపడి ఉందని వివరించారు. పాలిమర్ రంగం అభివృద్ధి చెందితే తయారీ రంగం విస్తరిస్తుందని, దాంతో ఉపాధి అవకాశాలు పెరిగి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు.

### మందగమనం తాత్కాలికమే... పరిశ్రమల ధైర్యం శాశ్వతం

గత ఆర్థిక సంవత్సరంలో పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, పాలిమర్ ధరల అస్థిరత, రవాణా, విద్యుత్ వ్యయాల పెరుగుదల, కార్మికుల కొరత వంటి అంశాలు పరిశ్రమపై ప్రతికూల ప్రభావం చూపాయని మంత్రి పేర్కొన్నారు. దేశ జీడీపీ వృద్ధికి సమాంతరంగా అభివృద్ధి చెందే పాలిమర్ రంగం గత ఏడాది కేవలం 2.4 శాతం వృద్ధిని మాత్రమే నమోదు చేసిందన్నారు. పీవీసీ పైపులు, హెచ్‌డీపీఈ పైపులు, ఆటోమొబైల్ రంగాలకు సంబంధించిన ఉత్పత్తుల్లో మందగమనం కనిపించినప్పటికీ పరిశ్రమల్లో విశ్వాసం ఏమాత్రం తగ్గలేదని అన్నారు.

హిప్లెక్స్–2026కు లభించిన విశేష స్పందనే దేశ పారిశ్రామిక రంగం భవిష్యత్తుపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. చరిత్ర చెబుతున్నదేమిటంటే... సంక్షోభ సమయాల్లోనే గొప్ప పరిశ్రమలు ఆవిర్భవిస్తాయని వ్యాఖ్యానించారు.

### సమగ్ర ప్రతిపాదనలు ఇవ్వండి... ప్రభుత్వం పరిశీలిస్తుంది

పరిశ్రమలతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐపీఎంఏ(AIPMA: All India Plastics Manufacturers' Association), టాప్మా (TAAPMA: The Andhra Pradesh Plastics Manufacturers Association), ఐపీఐ ( IPI: Indian Plastics Institute) వంటి పరిశ్రమల సంఘాలు విధానపరమైన అంశాలు, మౌలిక సదుపాయాల అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర ప్రతిపాదనలు అందిస్తే ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి విధానపరమైన సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలతో నిరంతర సంప్రదింపులే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

### పాలిమర్ రంగంలోనూ తెలంగాణకు అగ్రస్థానం

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో సాధించిన విజయాలను పాలిమర్ రంగంలోనూ పునరావృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్లాస్టిక్ ప్రాసెసింగ్, ఇంజినీరింగ్ ప్లాస్టిక్స్, మెడికల్ ప్లాస్టిక్స్, ప్యాకేజింగ్ టెక్నాలజీలు, పాలిమర్ కాంపౌండింగ్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ, ఈవీ విడిభాగాలు, ఎలక్ట్రానిక్స్ తయారీ, బయో ఆధారిత పాలిమర్ల రంగాల్లో తెలంగాణకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

### 2030 నాటికి 20 లక్షల టన్నుల వినియోగ లక్ష్యం

ప్రస్తుతం తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి సుమారు 13 లక్షల టన్నుల పాలిమర్ వినియోగం ఉందని, ప్రభుత్వం–పరిశ్రమలు సమన్వయంతో పనిచేస్తే 2030 నాటికి ఇది 20 లక్షల టన్నులకు పైగా చేరుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అవసరమైన మౌలిక వసతులు, నైపుణ్య మానవ వనరులు, పారిశ్రామిక వాతావరణం తెలంగాణలో ఉన్నందున దేశంలోనే ప్రముఖ పాలిమర్ తయారీ, ప్రాసెసింగ్ కేంద్రంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని అన్నారు.పర్యావరణ పరిరక్షణ, పారిశ్రామిక అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలని పేర్కొంటూ, గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలను అనుసరించే పరిశ్రమలకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో ఒడిదుడుకులు శాశ్వతం కావని, అవి ముగిసిన తర్వాత వచ్చే వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తెలంగాణ పరిశ్రమలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులు కొనసాగిస్తూ ఉపాధి అవకాశాలను సృష్టించాలని, ప్రతి అడుగులోనూ తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు అండగా నిలుస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రదర్శనలో 550కు పైగా ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు, అత్యాధునిక సాంకేతికతలను ప్రదర్శించనుండగా, భారత్‌తో పాటు విదేశాల నుంచి 50,000కు పైగా వ్యాపార సందర్శకులు హాజరుకానున్నారు. ఈ ప్రదర్శనలో గుజరాత్‌కు చెందిన సుమారు 160 కంపెనీలు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన 110 ఎగ్జిబిటర్లు, అలాగే చైనాకు చెందిన దాదాపు 40 కంపెనీలు పాల్గొంటున్నాయి.ప్రారంభ కార్యక్రమంలో టాప్మా అధ్యక్షుడు నరేంద్ర బద్వా, హిప్లెక్స్ కన్వీనర్ మీలా జయదేవ్, ఏఐపిఎమ్ ఏ ఉపాధ్యక్షుడు వెన్నం అనిల్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం..

- **రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
- **సైదాపూర్ చిగురుమామిడి మండలాల్లో రూ.2 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం..**

**కరీంనగర్, వెలుతురు ఆగస్టు 7:**

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం, గ్రామీణ మౌలిక వసతులు, మహిళా సాధికారత, పశుసంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

సైదాపూర్, చిగురుమామిడి మండలాల్లో శుక్రవారం రూ.2 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లిలో రూ.1.56 కోట్లతో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిపాలన భవనం, ఓపెన్ కవర్ షెడ్, ఆర్చి, బోర్‌వెల్, లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకపల్లి, సైదాపూర్ మార్కెట్ యార్డులో రూ.30 లక్షలతో 100 మెట్రిక్ టన్నుల గోదాం, నూతన మార్కెట్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు.చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో రూ.30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్, రూ.16 లక్షలతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో రూ.20 లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్రానికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు.ఆయచోట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ఆధునికీకరణ చేపడుతున్నామని చెప్పారు. ఐదు ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే ఏ గ్రామంలోనైనా సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు.




రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మళ్లాలని సూచించిన మంత్రి, సమీపంలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆరుతడి పంటలను కూడా విస్తృతంగా సాగు చేయాలని సూచించారు.వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు, వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని మంత్రి కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అనేక ఉపాధి అవకాశాలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామాల మధ్య రహదారి అనుసంధానం, 29 వంతెనల నిర్మాణానికి రూ.33 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందుర్తి–ములకనూరు వంతెనలు త్వరలో పూర్తవుతాయని, కరీంనగర్ ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా కొనసాగుతోందని, త్వరలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెత్తకుప్పలుగా మారుతున్న శంకర్‌పల్లి!

- **సాయంత్రం అయితే చాలు రోడ్లపై చెత్త దర్శనం.. ప్రజల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్యానికి తూట్లు**
- **ఇంటింటికీ చెత్త బండి వస్తున్నా.. రోడ్లపైనే చెత్త వేస్తున్న వైనం**
- **ప్లాస్టిక్ వ్యర్థాలతో డ్రైనేజీలకు ఆటంకం..**
- **దుర్వాసన, దోమలతో ప్రజలకు ఇబ్బందులు**

**శంకర్‌పల్లి, వెలుతురు ఆగస్టు 7 :**



శంకర్‌పల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి కొందరు ప్రజల నిర్లక్ష్య వైఖరి అడ్డంకిగా మారుతోంది. పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి చెత్త సేకరిస్తున్నప్పటికీ, కొందరు మాత్రం చెత్త బండి వచ్చినా చెత్తను అందులో వేయకుండా రాత్రి వేళల్లో రోడ్ల పక్కన, వీధుల చివరల్లో, ఖాళీ స్థలాల్లో పడేస్తున్నారు. దీంతో సాయంత్రం 7 గంటల తర్వాత శంకర్‌పల్లి పరిసర ప్రాంతాల్లో పలుచోట్ల చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి.

**చెత్త బండి వస్తున్నా.. రోడ్లపైనే చెత్త!**

ప్రతి ఇంటి వద్దకు మున్సిపల్ చెత్త సేకరణ వాహనం వస్తున్నప్పటికీ కొందరు తమ ఇంటి చెత్తను ప్లాస్టిక్ సంచుల్లో కట్టి రహస్యంగా రోడ్ల పక్కన పడేస్తున్నారు. రాత్రివేళల్లో పడేసిన చెత్తను ఉదయం వీధికుక్కలు చింపివేయడంతో ప్లాస్టిక్ కవర్లు, ఆహార వ్యర్థాలు రోడ్లపైకి చేరి పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి.

**డ్రైనేజీలకు ప్లాస్టిక్ వ్యర్థాల ముప్పు**

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రోడ్లపై పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రైనేజీల్లో చేరి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయి. దీంతో పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగునీరు రోడ్లపైకి వస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. చెత్తకుప్పల కారణంగా దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు**

చెత్తకుప్పల సమీపంలో ఉన్న వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. చెత్త నుంచి వచ్చే దుర్వాసన కారణంగా దుకాణాల వద్దకు వచ్చే వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని వ్యాపారులు వాపోతున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధులు పరిశుభ్రంగా ఉండాల్సిన సమయంలో చెత్తకుప్పలుగా మారడం పట్టణ ప్రతిష్టకు భంగం కలిగిస్తోందని స్థానికులు అంటున్నారు.

**అధికారులను విమర్శించే ముందు.. ప్రజలు బాధ్యత వహించాలి**

మున్సిపల్ అధికారులు చెత్తను సక్రమంగా తొలగించడం లేదంటూ ఫిర్యాదులు చేస్తున్న కొందరు, మరోవైపు తమ ఇంటి చెత్తను రోడ్లపైనే వేయడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. మున్సిపల్ సిబ్బంది అందిస్తున్న చెత్త సేకరణ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

**ప్రజల సహకారం తప్పనిసరి**

శంకర్‌పల్లిని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దాలంటే మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తప్పనిసరిగా మున్సిపల్ చెత్త సేకరణ వాహనానికే అందజేయాలని, రోడ్లపై, ఖాళీ స్థలాల్లో పడేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరుతున్నారు. అదేవిధంగా తరచూ చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**చెత్త రోడ్డుపై వేసి వారిపై జరిమానాలు విధించాలి**

**తంగేడి పల్లి సురేష్ గౌడ్ శంకర్పల్లి మున్సిపాలిటీ**




"క్లీన్ శంకర్‌పల్లి – గ్రీన్ శంకర్‌పల్లి" లక్ష్యం కేవలం అధికారుల చర్యలతోనే సాధ్యం కాదు. ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా చెత్తను సక్రమంగా పారవేసినప్పుడే అది సాకారం అవుతుంది. "పరిశుభ్రమైన శంకర్‌పల్లి.. అందమైన శంకర్‌పల్లి" కోసం ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాంగ్రెస్‌కు బలమైన స్వరం సామ రామ్ మోహన్ రెడ్డి

- **రామ్మోహన్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి: చిరుమర్తి రాజు**

**కూకట్ పల్లి ఆగస్టు 07 వెలుతురు:**



టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్ మోహన్ రెడ్డికి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకుడు చిరుమర్తి రాజు పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామ రామ్ మోహన్ రెడ్డి పార్టీ అప్పగించిన బాధ్యతలను ఆరంభం నుంచి సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ స్వరాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే రాజకీయ ప్రత్యర్థుల విమర్శలకు తనదైన శైలిలో సమాధానమిస్తూ పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచారని కొనియాడారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆదర్శంగా నిలవాలని, అందులో భాగంగా యువ, చురుకైన నాయకుడైన సామ రామ్ మోహన్ రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని చిరుమర్తి రాజు విజ్ఞప్తి చేశారు.ఆయన కి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్ముకుని పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు కూడా తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులను ప్రోత్సహించడం ద్వారా కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత బలపడుతుందని తెలిపారు.

# ఘనంగా హయత్ నగర్ నారాయణ స్కూల్ లో బోనాల పండుగ

**హయత్ నగర్ వెలుతురు ఆగస్టు 07:**



హయత్ నగర్ నారాయణ పాఠశాలలో (07-8-2026) శుక్రవారం రోజున తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో మరియు పోతురాజు వేషధారణలు, జానపద నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం రంగురంగుల అలంకరణలతో కళకళలాడగా, ఉపాధ్యాయులు విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.యం రవీంద్రబాబు గారు, ప్రిన్సిపల్ మానసగారు ,చాంప్స్ కో ఆర్డినేటర్ దివ్యగారు. ఈ-చాంప్స్ వైస్ ప్రిన్సిపల్ " కవిత, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో సీఐ మధుకు ఘన సన్మానం

- **ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ వివిధ పార్టీల నాయకులు**

**మంచాల వెలుతురు ఆగస్టు 07:**



మంచాల మండలం పోలీస్ స్టేషన్ సిఐ మధు గారికి అభినందనలు తెలుపుతూ స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించిన ప్రజాసంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ వివిధ పా ర్టీల నాయకులు ఈసందర్భంగా కంబాలపల్లి భాస్కర్ గతంలో పోలీస్ స్టేషన్ కు సామాన్య ప్రజ ఏదైనా సమస్యపై వెళ్లాలంటే గ్రామ పెద్దన ఏదైనా రాజకీయ పార్టీకి చెందిన నాయకులతో కలిసి వెళ్లేవారు అలా అయితేనే పోలీస్ స్టేషన్ ప్రజలకు గౌరవం ఉండేది అని అన్నారు తెలంగాణ రా ష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ప్రతిపౌరుడు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్యలు చెప్పుకొని ఫి ర్యాదులు ఇస్తున్నారు అన్నారు మారుమూల ప్రాంతం అయినా మంచాల పోలీస్ స్టేషన్ సీఐ మధు గారు నిరంతరం ప్రజలకు న్యాయ సలహాలు ఇస్తూ రోడ్డు ప్రయాణం భద్రత విషయంలో వాహనదారులకు అవగాహన కల్పిస్తూ జరిగే ప్ర మాదాల పైన ప్రజలకు సలహాలు సూచనలు గ్రామాల్లో యువకులకు డ్రగ్స్ గంజాయి మద్యపానానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పి స్తూ యువకులు మంచి మార్గంలో నడవాలని సూచనలు ఇస్తూ అనేక విషయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలో ఎలాంటి సమస్యలు ఘర్షణ వాతావరణం లేకుండా స్టేషన్ కు వచ్చిన ప్రతి పౌరుడికి గౌరవమిస్తూ గొడవల సమస్యల పరిష్కారం కోసం కేసులు కాకుం డా తాను సలహాలు ఇస్తూ రాజీమార్గం చూపుతున్న గొప్ప సీ ఐ మధు అని అన్నారు ప్రజలం తా కలిసి మెలిసి ఉండాలని సందర్భంగా హిందూ ముస్లింలు క్రైస్తవులు అనే భేదం లేకుండా ప్ర జ లంతా మమేకమై కలిసి ఉండాలని సూచనలిస్తూ ముందుకు సాగుతున్న సిఐ మధు ప్రజల కు మరిన్ని సేవలు చేయాలని కోరుకున్నారు ఈకార్యక్రమంలో మంచాల మండలం మాజీ ఎం పీ పీ కొర్ర శ్రీనివాస్ నాయక్.ఆకారపు కృష్ణ ఎన్నుదుల సురేష్ మాజీ ఎంపీపీ సుంకరి ప్రవీణ్ గౌడ్ మహమ్మద్ షాకీర్ లింగంపల్లి సురేష్ పాల్గొన్నారు

# 010 పద్దుతో వేతనాలు.. డీఏ బకాయిలు ఒకే విడతలో చెల్లించాలి




- **తపస్ రాష్ట్ర మీడియా కో కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి, తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ**

**మంచాల వెలుతురు ఆగస్టు 07:**

మంచాల మండలం కేంద్రంలో రంగారెడ్డి జిల్లా తపస్ మంచాల మండల శాఖ ఆధ్వర్యంలో త పస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ రాష్ట్ర మీడియా కో కన్వీనర్ సత్తారి రా జిరెడ్డి జిల్లాప్రధాన కార్యదర్శి పూజరి రమేశ కలిసి మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయ మరి యు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తపస్ ఆగస్టు1నచేసే రాష్ట్రమహాధర్నాకార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో రాష్ట్రటీచర్లు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రభుత్వం కదిలివచ్చిమ న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలపడం జరిగింది ఇప్పటికైన ప్రభుత్వం స్పం దించి పిఆర్సిప్రకటన చేయాలని పెండింగ్ బిల్లుల మంజూరు పెండింగ్ డిఎల విడుదల సిపిఎస్ రద్దు చేసిఓపిఎస్ ని అమలు చేయాలని మోడల్ స్కూల్ టీచర్లకు010పద్దు ద్వారా వేతనాలు చెల్లించి ఒకేసారి మొత్తం డిఎ ఏరియాలు చెల్లించాలని అన్నారు అదే విధంగా ఎస్ ఎస్ ఏ ఉ ద్యోగులు మరియు కేజీబీవీ టీచర్ల సమస్యల పరిష్కారం2010కి ముందు నియామకం అయిన టీచర్లకుటెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని గురుకుల పాఠశాలల్లో టీచర్ల సమస్యలుపరిష్క రించాలని కదా మరియు 2008 డిఎస్సి టీచర్ల సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల శివ కుమా ర్ మరియు కావలి ద త్తాత్రేయ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా బాధ్యులు రావుల వెంకటేష్ మండల బాధ్యు లు యాదగిరి రవీందర్ రావు సుమలత విజయ జ్యోతి జంగయ్య మల్లేష్ రాములు రాజవర్ధన్ రెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుందాం

- **యువతకు కొనింటి శశికాంత్ పిలుపు**

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 07 :**







చేవెళ్ల అసెంబ్లీ శంకరపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొనింటి శశికాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత స్టిక్కర్ ప్రచారం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. దేశంలో ప్రజాస్వామ్యం, జవాబుదారితనం, మరియు రాజ్యాంగ విలువల పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కొనింటి శశికాంత్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరి వల్ల దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై యువత నిరంతరం గళమెత్తాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెందిప్ప గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భారత్ నేతృత్వంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై తమ నిరసనను వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న కేంద్ర నిర్ణయాలపై తమకు సమాధానాలు కావాలని ప్లకార్డులు, స్టిక్కర్ల ద్వారా డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రచారంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, సంపత్, శ్రీధర్, కిషోర్, నసీర్, ప్రవీణ్, పవన్ తో పాటు పలువురు విద్యార్థులు, స్థానిక యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూల్చడంతో పాటు అరెస్టులు చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ వెలుతురు ఆగస్టు 07:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో జగద్గిరిగుట్ట సర్వేనెంబర్ 348 /1 లో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వెంటనే వాటిని కాపాడాల్సిందిగా నేడు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో రాజేష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు ఎమ్మార్వో కి జగద్గిరిగుట్ట 348/1 లో జాంబవంతుని గుడి స్థలంలో గతంలో కూల్చివేసినప్పటికీ మళ్లీ మళ్లీ నిర్మాణాలు సాగుతున్నాయని, ఇలాగా అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని కావున కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన స్థలాలను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వెంటనే సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతిలో వెళ్లే ప్రమాదం ఉందని దానివల్ల భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూమి అనేది లేకుండా పోతుందని అన్నారు. రాజీవ్ గృహకల్ప లోని షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించిన భూమిని కూడా పట్టాలు ఉన్నాయని నెపంతో ఆక్రమించుకుంటున్నారని ఆ పట్టాలు నిజమో కావొ తెలుసుకొని ఫేక్ పట్టాలో సూచించిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, సోమయ్య నగర్ సలాసర్ స్థలం అనుకొని చిన్న ప్లాట్లుగా చేసి అమ్ముతున్నట్టు ప్రచారం జరుగుతుందని, వేద పాఠశాల నుండి వెళ్లే దారి పక్కన స్థలాలు కూడా ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే వాటిని కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడా లని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి రాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానందలు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయా సంఘంలో చేరాలి

- **రంగారెడ్డి జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోశాదికారి డాక్టర్ జగన్నాథ్**

**మంచాల వెలుతురు ఆగస్టు 07:**

మంచాల మండలం వివిధ గ్రామాల పాఠశాలలో పర్యటించి టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించి ఉపాధ్యాయులతో మాట్లాడిన రంగారెడ్డి జిల్లాకోశాధికారి డాక్ట ర్ జగన్నాథ్ ఈసందర్భంగామాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు పిఆర్.సిని ప్రకటించలేదని ఆరు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారుమరియు ప్రభుత్వం వెంటనే పిఆర్సిని ప్రకటించి పెండింగ్ లో ఉన్న డిఏలు ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు ఉపాధ్యా యులకు నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానము అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్నాథ్తో పాటుగామంచాల మండలం అధ్యక్షుడు డాక్టర్ అజ్మత్ ఖాన్ ప్రధానకార్యదర్శి తుల్ రామ్ ఉపాధ్యక్షులు మండలయాదయ్య జిల్లానాయకులు వెంకటనరసయ్య పాల్గొన్నారు.



# చేనేత వస్త్రాలు ధరించండి చేతి వృత్తులను కాపాడండి : ఎస్సై శోభన్ బాబు

- రిటైర్మెంట్ లేని వృత్తి చేనేత వృత్తి : రమాదేవి సర్పంచ్
- దేశ స్వతంత్ర సంగ్రామం మొదలైంది చేనేతతో : అవ్వారి భాస్కర్
- అందరికీ ముద్ర లోన్లు ఇప్పిస్తా: సిలువేరు సుదర్శన్




**మునుగోడు వెలుతురు ఆగస్టు 07:**

చేనేత వస్త్రాలు ధరించి చేతి వృత్తులను కాపాడాలని మునుగోడు ఎస్సై శోభన్ బాబు శుక్రవారం స్థానిక మునుగోడు శ్రీ భక్త మార్కండేయ దేవస్థాన ప్రాంగణంలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ సభలో అన్నారు చేనేత కార్మికులు ఎన్నో వ్యయ ప్రయాసల కూర్చి అందమైన చేనేత చీరలు తయారు చేస్తూ సమాజానికి అందిస్తున్నారని కొనియాడారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రమాదేవి మాట్లాడు తూ పదవి విరమణ లేని వృత్తి ఏదైనా ఉందంటే అది చేనేతరుత్తే అని ఎంతో అందమైన చీరలు తయారు చేస్తూ మునుగోడు కు పేరు తెస్తున్నారని కొనియాడారు . మునుగోలు చేనేత సహకార సంఘం అధ్యక్షులు అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామం పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తులను వ్యతిరేకిస్తూ చేనేత కార్మికులు పాలిస్టర్ వస్త్రాలను 1905 వ సంవత్సరంలో బెంగాల్లో తగలబెట్టి ప్రథమ స్వతంత్ర సంగ్రామాన్ని మొదలుపెట్టారని కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న చేనేత కార్మికుల త్రిఫ్ట్ ఫండ్, నేతన్న నేస్తం, బీమా పెండింగ్ విధులు వెంటనే విడుదల చేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వం చేనేత పై విధించిన ఐదు శాతం జీఎస్టీ తొలగించాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా భవాని సిల్క్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు సిలివేరు సుదర్శన్ మాట్లాడుతూ జియో టాక్ కలిగి వున్న ప్రతి చేనేత కార్మికునికి ముద్ర లోన్ లు అందజే స్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు మిరియాల సుభద్ర, రావిరాల కుమారస్వామి , గంజి నరేందర్, మిరియాల సత్తయ్య, సింగం వెంకటేశం, సంగిశెట్టి చంద్రకళ, కర్నాటి రాజు బొల్ల చంద్రకళ, సింగం సత్తయ్య గంజి రాజయ్య, చెరుపల్లి యాదగిరి, కర్నాటి రాజు, మిరియాల మధుకర్, సింగం స్వామి, చిలుకూరి మధు, సింగం ఈశ్వరమ్మ, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పాల్గొన్నారు.

# వికలాంగుడి బీర్ల ఫౌండేషన్ అండ.. ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ

- వెల్మజాలకు చెందిన సింగారం రమేష్‌కు కాంగ్రెస్ నేత ఈరసరపు యాదగిరి గౌడ్ భరోసా

**గుండాల ఆగస్టు 07( వెలుతురు):**

గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన వికలాంగుడు సింగారం రమేష్ సొంత ఇంటి కోసం ఎన్నో రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో, చివరకు అతని బాధకు బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది.ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ శుక్రవారం గుండాల తహసీల్దార్ కార్యాలయం వద్ద రమేష్‌ను కలిసి అతని సమస్యలను తెలుసుకున్నారు. ఇల్లు కోసం గ్రామ సర్పంచ్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు కూడా దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగ లేదని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.దీనికి వెంటనే స్పందించిన యాదగిరి గౌడ్, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్మజాల గ్రామంలో సింగారం రమేష్‌కు త్వరలోనే ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. వికలాంగులు, నిరుపేదల పక్షాన బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, గుండాల గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొడిచేటి వెంకన్న, ఏలూరు రామ్ రెడ్డి, దూదిగాని నాగరాజు, కొడపర్తి భాస్కర్, ఆవుల శ్రీను, అనపర్తి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మోత్కూర్ లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**మోత్కూర్, ఆగస్ట్ 07,వెలుతురు :**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున స్థానిక చేనేత పారిశ్రామిక సహకార సంఘం మోత్కూర్ నందు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆచార్య కొండా లక్ష్మణ్ ఆశయాలను సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు వంగరి రాములు,ఉపాధ్యక్షురాలు మంచ పద్మ, కార్యదర్శి మహేశ్వరం మధుసూదన్, కోశాధికారి పోచం కన్నయ్య, డైరెక్టర్లు ఏలూరి మత్స్యగిరి, రాజారాం,జోగు మచ్చేందర్, జల్ది రవీందర్,ఎలగందుల సుజాత, సంఘ మేనేజర్ వేముల నరసయ్య, దోర్నాగోపయ్య పాల్గొన్నారు



# రామన్నపేట బిజెపి మండల కార్యవర్గ సమావేశం



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 07:**

బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకరికంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ పాల్గొని వీరు ఇరువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే గ్రామ పంచాయతీలు నడుస్తున్నాయి. అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం సహకారంతోటే మౌలిక వసతులు అనేది జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిధులు అనేది గ్రామపంచాయతీలకు ఇప్పటివరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటు చర్యగా వర్ణిస్తూ మాట్లాడారు. అనంతరం కార్యవర్గ సమావేశంలో క్రింది తీర్మానాలు ఆమోదించడం జరిగింది. రామన్న పేట నియోజకవర్గం తిరిగి పునరుద్ధరించవలసిందిగా తీర్మానించడం జరిగింది. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్మాణం చేపట్టాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ధర్మారెడ్డి పెల్లి పిలాయి పెల్లి కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. మండలంలో ఉన్న 24 గ్రామాలలో పెండింగ్లో ఉన్న సిసి రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీలని వెంటనే పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ డిమాండ్ చేయడం జరిగింది. పట్టణ కేంద్రంలో సుభాష్ సెంటర్ నుండి నీర్నాముల రోడ్డు వరకు రోడ్డు వెడల్పు చేసి ప్రజా రవాణా ని సులభతరం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు పోయే రోడ్లని మరమ్మత్తులు చేసి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య ఏళ్ల సంజీవరెడ్డి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, షానగుండ భిక్షమాచారి, జల లక్ష్మీనారాయణ, రాపోలు స్వామి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యానారాయణ, మూడుదొడ్ల అనూష, రమేష్, మిర్యాల రాజ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు కంభం పాటి శివరంజన్, బట్టే రమేష్, గజ్జల రాము కార్యద ర్శులు బాత్క నరేష్, రేపాక లింగస్వామి వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుడి బీర్ల ఫౌండేషన్ అండ.. ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ

- వెల్మజాలకు చెందిన సింగారం రమేష్‌కు కాంగ్రెస్ నేత ఈరసరపు యాదగిరి గౌడ్ భరోసా

**గుండాల ఆగస్టు 07( వెలుతురు):**

గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన వికలాంగుడు సింగారం రమేష్ సొంత ఇంటి కోసం ఎన్నో రోజులుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో, చివరకు అతని బాధకు బీర్ల ఫౌండేషన్ అండగా నిలిచింది.ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ శుక్రవారం గుండాల తహసీల్దార్ కార్యాలయం వద్ద రమేష్‌ను కలిసి అతని సమస్యలను తెలుసుకున్నారు. ఇల్లు కోసం గ్రామ సర్పంచ్‌తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు కూడా దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు న్యాయం జరగలేదని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. వికలాంగులు, నిరుపేదల పక్షాన బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, గుండాల గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొడిచేటి వెంకన్న, ఏలూరు రామ్ రెడ్డి, దూదిగాని నాగరాజు, కొడపర్తి భాస్కర్, ఆవుల శ్రీను, అనపర్తి యాదగిరి పాల్గొన్నారు.



# గుండాలలో బీజేపీ బూత్ అధ్యక్షుల ఎంపిక

**గుండాల ఆగస్టు 07 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయి సంస్థాగత బలోపేతానికి గుండాల గ్రామంలో నూతన బూత్ అధ్యక్షులను ఎంపిక చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల ఇన్‌చార్జి గుజ్జ సోమనర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎంపిక జరిగింది.బూత్ నెం. 260కు అవిరెండ్ల సతీష్, బూత్ నెం. 261కు బంగారోజు సోమన్నలను బూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.



# మోత్కూర్ మున్సిపాలిటీలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం



**మోత్కూర్, ఆగష్టు 07,వెలుతురు న్యూస్ :**

ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ మున్సిపాలిటీలో 6 వ వార్డు, 12వ వార్డ్ లలో చైర్ పర్సన్ శ్రీమతి గడ్డం స్వప్న, కౌన్సిలర్ మెంట రమణలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ వర్షం నీరు టైర్లు, పాత వస్తువులలో నిలువ కుండా చూసుకోవాలని ఎందుకంటే నిలువ ఉన్న నీటిలో దోమలు పెరుగుతాయని దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ వార్డు ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించారు.అలాగే మిగతా వార్డులలో కూడా కౌన్సిలర్లు ఫ్రై డే డ్రై డే ను నిర్వహించి వార్డు ప్రజలకు తగు జాగ్రత్తలు సూచనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి కిరణ్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, మేడి నవీన్, మున్సిపల్ సిబ్బంది మెంట నరసింహ, రాములు, , ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య సిబ్బంది, వార్డు మహిళలు లావణ్య, రాములమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.



# రసాయన మందులు ఎరువులు వాడడం వల్ల భూమి నిస్సారంగా మారుతుంది

- ఆహారం ఔషధంగా మారాలంటే సేంద్రియ వ్యవసాయం మంచిది
- మునుగోడు నియోజకవర్గంలో రైతులను పామ్ ఆయిల్ సాగుకు మల్లెలా, సేంద్రీయ వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలి
- ప్రతి గ్రామం నుండి సిన్సియర్ గా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులను ఎంపిక చేయండి
- చండూరు మండల పరిషత్ కార్యాలయం సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**చండూరు వెలుతురు ఆగస్టు 07:**

చండూరు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమాలపై చండూరు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులతో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ సమావేశంలో చండూరు మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన వివరాలను 17 శాఖలకు చెందిన అధికారులు గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.. వ్యవసాయం ఉద్యానవన శాఖకు సంబంధించి జరిగిన చర్చలో మునుగోడు నియోజకవర్గం లో ఆయిల్ ఫామ్ సాగులో రైతులకు అయ్య ఖర్చు వచ్చే లాభాలకు సంబంధించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.. మునుగోడు నియోజకవర్గం లో రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మల్లేల అధికారులు రైతులను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.. ఆయిల్ ఫామ్ సాగును పెద్దఎత్తున పెంచేలా చర్యలు తీసుకోవాలని మునుగోడు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రస్తుతం మనం తీసుకుంటున్న ఆహారం అంతా కల్తిమయమైపోయిందని ఆహారం ఔషధంగా మారాలంటే సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.. సేంద్రియ వ్యవసాయం అంటేనే మునుగోడు నియోజకవర్గం గుర్తొచ్చేలా ఇప్పటి నుండే రైతులను ప్రోత్సహించాలని కోరారు.. ప్రతి గ్రామం నుండి సిన్సియర్గా సేంద్రియ వ్యవసా యం చేసే రైతులను ఎంపిక చేసి వారి ద్వారా మిగతా రైతులను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు.. సేంద్రియ పంటలకు మార్కె టింగ్ సౌకర్యాలు కల్పించే బాధ్యత నాదని భవిష్యత్తులో మునుగోడు నియోజకవర్గ సేంద్రి య పంటలకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడమే ప్రధాన ఉద్దేశం అన్నారు .ఈ సమావే శంలో గౌరవ ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , మండల శాఖల అధికారులు, చండూరు మండల గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 07:**

ఇటీవల అనారోగ్యంతో కాటం నరసింహ మరణించారు. తన వంతు సహాయం టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, టియు ఎఫ్ మైనార్టీ సెల్ కన్వీనర్,హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం అరకింటల్ బియ్యం, రూ 2500/_ రూపాయలు నగదు అందజేశారు. ప్రభుత్వం కాటం నరసింహ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, మల్లం సైదులు, కాటం రమేష్, కాటం నిర్మల, మరియు వారి కూతురు మమత తదితరులు పాల్గొన్నారు.



# టీయూటీఎఫ్ పదహారో ఆవిర్బావదినోత్సవం

- పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: టీయూటీఎఫ్

**సూర్యాపేట వెలుతురు ఆగస్టు 07:**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి,తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమమే ఊపిరిగా అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ఒక చారిత్రక అవసరంగా 7 ఆగస్టు 2011న ఆవిర్భవించి 15 సంవత్సరాలు పూర్తయ్యి 16 వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో టీయూటీఎఫ్ జెండాను రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దామెర శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దామెర శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన,లోపభూయిష్టమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్)ను వెంటనే రద్దు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల మానిఫెస్టోలో అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే చెల్లిస్తాం అని హామీ ఇచ్చి ఇప్పటికీ రావలసిన ఆరు డీఏలు బకాయి పెట్టడం వల్ల




తెలంగాణ ఉద్యోగులకు,పెన్షనర్లకు ప్రతి నెలా 21.84 శాతం జీతానికి కోత పడి భారీ నష్టం జరుగుతుందని,పీఆర్సీ గడువు ముగిసి గత నెలతో మూడు సంవత్సరాలు దాటినా ఇప్పటివరకు రిపోర్టును తెప్పించుకోక పోవడం దారుణమని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఊట్కూరి జానకి రాములు,సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మామిడి అరవిందు,కస్తూరి కిషన్ ప్రసాద్ జిల్లా గౌరవాధ్యక్షులు కటకం నర్సింహస్వామి పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

- చేనేత కార్మికుల కళానైపుణ్యం అమోఘం: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**





భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ నగరంలోని 39వ డివిజన్‌లో ఉన్న చేనేత సహకార సంఘం కార్యాలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు చేనేత మగ్గంపై స్వయంగా నేయడం ద్వారా మగ్గం పనితీరును తెలుసుకుని, చేనేత కార్మికుల అద్భుతమైన కళానైపుణ్యాన్ని అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేనేత కార్మికుల ప్రతిభను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయడానికి, చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు, మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు విశేష కృషి చేశారని తెలిపారు. ఆ కృషిలో భాగంగానే 2015 ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో విదేశీ వస్త్రాల బహిష్కరణ, స్వదేశీ ఉద్యమంలో చేనేత కార్మికులు అందించిన సేవలు చారిత్రాత్మకమైనవని కొనియాడారు. చేనేత రంగం భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్లు, సభ్యులను ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికుల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్, తెళ్ళ లక్ష్మి రమేష్, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, బీజేపీ నాయకులు గుంజేటి మెతుకు సత్యం, శివన్న, అడిచర్ల రాజు, సతీష్, మునిందర్, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు, సభ్యులు ,మహిళలు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దిగ్వాల్ అండర్‌పాస్ పనులకు వేగం

- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని NHAIకి ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశం...
- గ్రామస్థుల అవసరాలకు అనుగుణంగా అండర్‌పాస్ డిజైన్ రూపొందించాలని సూచన...
- ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 07:**



జహీరాబాద్ నియోజకవర్గంలోని దిగ్వాల్ గ్రామ సమీప జాతీయ రహదారిపై ప్రతిపాదిత అండర్‌పాస్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు..అనంతరం దిగ్వాల్ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే స్థానిక గ్రామస్థులతో సమావేశమై అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు, ప్రజల అవసరాలు, రాకపోకల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. గ్రామస్థుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అండర్‌పాస్ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని NHAI అధికారులకు ఆదేశించారు..ప్రజల అవసరాలకు అనుగుణంగా అండర్‌పాస్ డిజైన్ రూపొందించాలని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అంశాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే డిజైన్, సాంకేతిక అనుమతుల ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..జాతీయ రహదారిపై ప్రజలు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అండర్‌పాస్ కీలకంగా ఉపయోగపడుతుందని, దిగ్వాల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే మాణిక్‌రావు తెలిపారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అండర్‌పాస్ నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు..ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, మాజీ ఎంపీపీ బొగ్గల సంగమేశ్వర్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహా గౌడ్, సర్పంచ్ సోహెల్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, కరణ్ రాజ్, నాయకులు విఠల్ రెడ్డి, ముద్దసిర్, జుబేర్, జావేద్, వినోద్, షాహిద్, అశోక్, కరణ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**

12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గీత భవన్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, నేతన్నలు పాల్గొన్న భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమం, సంప్రదాయ చేనేత పరిరక్షణపై చర్చించారు.టెస్కో కరీంనగర్ డివిజన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియం ప్రాంగణంలో ప్రత్యేక చేనేత ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ పరిశీలించి చేనేత ఉత్పత్తుల నాణ్యతను అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేతన్నల కళానైపుణ్యాన్ని ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచడం ద్వారా నేతన్నల జీవనోపాధి బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ, జిల్లా పద్మశాలి సమాజ అధ్యక్షుడు మెతుకు సత్యం, 18వ డివిజన్ కార్పొరేటర్ మరియు జిల్లా పద్మశాలి సమాజ గౌరవ అధ్యక్షుడు వాసాల రమేష్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్, టెస్కో డీఎంఓ జనార్ధన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సుమారు 500 మంది నేతన్నలు, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీ జి. రాఘవరావు, శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ కొత్త పెన్షన్ నిబంధనలపై కదం తొక్కిన శంకరపట్నం బీజేపీ

- కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై బైఠాయింపు.. ఆందోళన
- కొత్త పెన్షన్ నిబంధనలతో పేదలకు తీవ్ర అన్యాయం...
- నిబంధన పేరిట పెన్షన్లలో కోత పెడితే ఊరుకోం....
- బీజేపీ నేతలు మాడ వెంకటరెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి, ఏనుగుల అనిల్

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**



కాంగ్రెస్ సర్కార్ కొత్త పెన్షన్ నిబంధనలను మార్పు చేయాలని , అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం రోజున కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి వద్ద ఆందోళన చేపట్టి బైఠాయించారు. కొత్త నిబంధన ప్రతులను దాహనం చేశారు.. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి , మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ లు మాట్లాడుతూ ప్రత్యేకంగా 70 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం అత్యంత అన్యాయమైన నిర్ణయం అన్నారు. 57 సంవత్సరాల వయస్సు దాటిన ఎంతో మంది పేద వృద్ధులు పని చేయలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, . అలాంటి వారిని పెన్షన్‌కు దూరం చేయడం సంక్షేమ ప్రభుత్వ లక్ష్యానికి విరుదం అన్నారు.వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వితంతు మహిళలకు 40 సంవత్సరాల వయోపరిమితి విధించడం కూడా పూర్తిగా అన్యాయమని, . భర్తను కోల్పోయిన మహిళ ఏ వయస్సులో ఉన్నా ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందని, . అందువల్ల వితంతు పెన్షన్‌కు ఎలాంటి వయోపరిమితి లేకుండా అర్హులైన ప్రతి వితంతు మహిళకు పెన్షన్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన అర్హత నిబంధనలను కూడా పునఃసమీక్షించి, నిజమైన పేదలకు న్యాయం జరిగేలా తక్షణమే సవరణలు చేయాలని ఆయన బీజేపీ శంకరపట్నం మండల శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, కొయ్యడ



అశోక్, దాసారపు నరేందర్, నిమ్మశెట్టి సంపత్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, ఎల్కపెల్లి సంపత్, మందాడి జగ్గారెడ్డి, కనకం కుమార్, పడాల వెంకటలక్ష్మి, లోకి కుమార్ ,చెర్ల శ్రీనివాస్, గూళ్ల రాజు, లక్ష్మి ,బోడ తిరుపతిరెడ్డి, రాజేందర్, వెంగళ ప్రవీణ్, మండల్ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఏగరాలి... దేశభక్తిని చాటి చెప్పండి...

- హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం లను సక్సెస్ చేయండి....
- బీజేపీ రాష్ట్రకార్యసభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి..

కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:

ఆగస్టు 15న జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తలపెట్టిన హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం, 'తిరంగా యాత్ర' లను సక్సెస్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మహాత్మా నగర్ లోని శ్రీ తపాలా లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండపంలో హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ తిరంగా యాత్ర నిర్వహణ కోసం బిజెపి శ్రేణులు సమాయత్తం కావాలని, దేశభక్తిని చాటేలా ఈ నెల 10 నుండి దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాములు ప్రారంభం అవుతాయని తెలిపారు. మండల పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ప్రోగ్రామ్ లను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టి, ప్రజలు విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు.అలాగే ఆగస్టు 12 నుంచి 14 వరకు మహాపురుషుల, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు శుద్ధి చేసి , స్మారక చిహ్నాల చుట్టూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు అన్ని మండలాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతి పౌరుడిని మానసికంగా దేశంతో అనుసంధానించే సామాజిక ఉద్యమంగా మార్చాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాములు ప్రతి ఏటా ఘనంగా జరుగుతున్నాయని నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

- **అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాలి.. చింతం శ్రీనివాస్..**

హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలు ప్రతి ఇంటిపై ఎగరాలని , ఆ దిశగా పార్టీ శ్రేణులు కృషి చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ పిలుపునిచ్చారు..ముఖ్యంగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ నిబంధనల వల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ అర్హతల నిబంధనలు పేదలు, వృద్ధులు, వితంతు మహిళలు మరియు నిజమైన అర్హుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ప్రత్యేకంగా 70 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం అత్యంత అన్యాయమైన నిర్ణయం అన్నారు. 57 సంవత్సరాల వయస్సు దాటిన ఎంతో మంది పేద వృద్ధులు పని చేయలేని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. అలాంటి వారిని పెన్షన్‌కు దూరం చేయడం దారుణమన్నారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వితంతు



మహిళలకు 40సంవత్సరాల వయోపరిమితి విధించడం కూడా పూర్తిగా అన్యాయమని , భర్తను కోల్పోయిన మహిళ ఏ వయస్సులో ఉన్నా ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, వితంతు పెన్షన్‌కు ఎలాంటి వయోపరిమితి లేకుండా అర్హులైన ప్రతి వితంతు మహిళకు పెన్షన్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు.ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వం పట్టించుకోకపోతే, ఈ అన్యాయమైన నిబంధనలను ఉపసంహరించుకోకపోతే, భారతీయ జనతా పార్టీ తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి కల్యాణ్ చంద్ర , జిల్లా ఈసీ మెంబర్ మావురపు సంపత్ మండల జనరల్ సెక్రెటరీ గొట్టిముక్కల తిరుపతిరెడ్డి , సీనియర్ నాయకులు పాశం రాఘవరెడ్డి ,ఎర్రోజు లక్ష్మణ్ ,ఎలుక పెల్లి స్వామి, బుర్ర శ్రీనివాస్ ,పడాల శ్రీను, విశ్వరూప చారి బూత్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,రాపర్తి రవీందర్, నరేషు ,గంటూ రాజు ,పిట్ట మహేశ్ మాడిశెట్టి నరేష్ ,బుడిగ మహేష్ కుమార్ ,మహేందర్ రెడ్డి, జక్కోజు అనిల్ ,బూరుగు శ్రీనివాస్ రెడ్డి, కామర వెంకటేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2వ డివిజన్ చంద్రపురి కాలనీలో రూ.28 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 2వ డివిజన్ చంద్రపురి కాలనీలో రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే నగరపాలక సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాధినేని మునీందర్, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఆల్ఫా ఉన్నత పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహణ

**ఎల్బీనగర్ వెలుతురు ఆగస్టు 7:**

ఎల్.బి.నగర్, చింతలకుంట లో ఆల్ఫా ఉన్నత పాఠశాలలో తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ఆల్ఫా ఉన్నత పాఠశాలలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను ఎత్తుకొని బ్యాండు భజనల మధ్య ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూబోనాలు అంటే కేవలం పండుగ మాత్రమే కాదు. ఇది తల్లి మహంకాళి పట్ల మనకున్న భక్తికి, ఊరి క్షేమం కోసం చేసే మొక్కు. మన పూర్వీకుల నుండి వస్తున్న ఈ సంప్రదాయాన్ని తదుపరి తరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉంది"★ అని అన్నారు. బోనాల పండుగ యొక్క



విశిష్టతను వివరిస్తూ "ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనం సమర్పించడం వల్ల గ్రామంలోని రోగాలు తొలగిపోయి, పంటలు బాగా పండి, అందరూ సుఖ సంతోషాలతో ఉంటారని మన నమ్మకం. బోనంలో వండిన అన్నం, పాలు, బెల్లం అన్నీ అమ్మకు నైవేద్యంగా సమర్పిస్తాం. ఇది మన తెలంగాణ సంస్కృతికి గుర్తింపు" అని విద్యార్థులకు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరగా అందరికీ ప్రసాద వితరణ చేశారు.

# వరి సాగుపై పూర్తిగా ఆధారపడొద్దు

- **ప్రత్యామ్నాయ పంటలు కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి**
- **వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి**
- **రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 07:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్ననేపథ్యంలో రైతులు వరిసాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు కూరగాయల సాగువైపు మొగ్గు చూపాలని అన్నారు ప్రస్తుత వాతావరణ అంచనాలు నీటి ల భ్యత జలాశయాల పరిస్థితులను పరిగణ నలోకి తీసుకుని రైతులు సాగు ప్రణాళిక రూపొం దిం చుకోవాలని తెలిపారు అధికనీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా తక్కువ నీటితోసాగు చేయగల కంది పెసర మినుముజొన్న సజ్జమొక్కజొన్న నువ్వులు వంటి పంటలను స్థానిక పరి స్థితులకు అనుగుణంగా ఎంపిక చేసు కోవాలని సూచించారు వ్యవసాయశాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించి వాతావరణ పరిస్థితులకు అ నుగుణంగా పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు రైతులు కూడావ్య వసాయ విస్తరణ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలనుగణ నీయంగా తగ్గించుకోవచ్చని అందువల్ల వాతావరణ హెచ్చరికలు వ్యవసాయశాఖ సూచనలను నిరంతరం అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు అదే వి ధంగా సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటలఎం పికలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సి.నారా యణ రెడ్డి ఐఏఎస్ సూచించారు అందుబాటులో ఉన్ననీటి వనరులను దృష్టిలో ఉంచుకుని త క్కువ నీటి అవసరం ఉండే



ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం ద్వారా పంటనష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

# పెసర ఆయిల్ ఫామ్ పంటల క్షేత్ర పరిశీలన

- **రైతులకు సబ్సిడీపై పెసర కంది విత్తనాలు**
- **వ్యవసాయ అధికారి సైదా నాయక్**

**నూతనకల్ ఆగస్టు 7(వెలుతురు):**

మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదా నాయక్ ఏ ఈ ఓ ల బృందం శుక్రవారం క్షేత్ర పర్యటనలో భాగంగా ఆరుతడి పంటలు పరిశీలించారు. నూతనకల్ మండలంలో ఎర్రపహాడ్ గ్రామంలోని వ్యవసాయ రైతు కొండ్ర వెంకట్రెడ్డి పెసర మరియు ఆయిల్ పామ్ తోటలను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతము పెసర పంట పూత మరియు పిందే దశలో ఉన్నది పెసర నందు ఆకు మచ్చ తెగులు బూడిద తెగులు మరియు పల్లాకు తెగులు గుర్తించడం జరిగింది దాని నివారణకు కార్బన్డిజమ్ మ్యాంకోజెబ్ ఒక లీటర్ నీటికీ 3 గ్రాములు బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు పల్లాకు తెగులు అనేది తెల్ల దోమ కారణంగా వైరస్ అనే తెగులు వ్యాపించడం జరుగుతుంది దీని నివారణకు తయా మితగ్జామ్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3



ఎంల్ చొప్పున ఒక లీటర్ నీటిలో కలిపి చేను మొత్తం పిచికారి చేయాలి అని ఏవో తెలిపినారు.ప్రస్తుతము ఎల్ ని నో ప్రభావం చేత తెలంగాణ రాష్ట్రంలో ఆశించిన వర్షపాతం లేని కారణంగా రైతులు అందరూ వరి పంట సాగును తగ్గించి వర్షాధార పంటలు పెసర, కంది ,మినుములు, మొక్కజొన్న, వేరుశనగ జొన్నలు, సజ్జలు మొదలైన పంటలను సాగు చేయాలని, సబ్సిడీపై కంది, పెసర విత్తనాలు రైతు వేదికలలో అందుబాటులో ఉన్నవి. కంది 4 కేజీల బ్యాగు రు.400, పెసళ్లు 4 కేజీల బ్యాగు రు.304 కావలసిన రైతులు వినియోగించుకో వాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ లు జానయ్య,సాయి ప్రసాద్,పావని, సంధ్య,రైతులు కొండ్ర వెంకట్రెడ్డి వినోద, సురేష్, మల్లయ్య పాల్గొన్నారు.

# తుర్కలశాపురంలో ఎస్బీఐ మినీ బ్యాంక్ ప్రారంభం

- **గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు ఇక మరింత చేరువ**
- **ఎస్బీఐ ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభం**

**గుండాల, ఆగస్టు 7 (వెలుతురు):**

గుండాల మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ★కస్టమర్ సర్వీస్ పాయింట్ (మినీ బ్యాంక్)★ను ఎస్బీఐ మేనేజర్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కునగళ్ళ లిల్లీ సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ మినీ బ్యాంక్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుర్కలశాపురంతో పాటు సమీప గ్రామాల ప్రజలు నగదు లావాదేవీలు, ఖాతా సేవలు, ఈ–కేవైసీ, మహిళా సంఘాల రుణాల రీపేమెంట్లు, ప్రభుత్వ పథకాల నమోదు వంటి పలు సేవలను గ్రామంలోనే సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన తదితర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సేవలు కూడా ఈ మినీ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్యాంకింగ్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పే పాయింట్ మేనేజర్ డి. రాజు యాదవ్, ఇమ్మడి దశరథ గుప్త, కునగళ్ళ మల్లేశం, ఆవుల సాయి ప్రసాద్, చిలుకూరి మోహన్ .పొన్నగాని అంజయ్య,



జోగు రమేష్, కునగళ్ళ గణేష్, వంగూరి మల్లేష్ యాదవ్, వంగూరి అనిల్ యాదవ్, ఉప్పుల వీరస్వామి యాదవ్, మరోజు మధు, ప్రేమ్ చంద్, మహేష్, ప్రవీణ్, పే పాయింట్ ప్రతినిధులు ప్రణయ్, కిరణ్, సతీష్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# TX హాస్పిటల్ బంజారాహిల్స్ ను డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

- **డా.పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి, హైదరాబాద్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**

బంజారాహిల్స్‌లోని TX హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా MRI, అల్ట్రాసౌండ్ స్కానింగ్ విభాగాలు, OP, రిజిస్ట్రేషన్, టారిఫ్ బోర్డులు, లిఫ్ట్ సౌకర్యాలు మరియు ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లను పరిశీ లించారు.అలాగే HR డాక్యుమెంట్స్, PC&PNDT నిబంధనల అమలు, రిజిస్ట్రేషన్ వివరాలు మరియు Clinical Establishments Act (CEA) ప్రకారం ఆసుపత్రి నిర్వహణ జరుగుతున్నదా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆసుపత్రి యాజమాన్యం అన్ని చట్టప రమైన నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, రోగులకు సురక్షితమైన మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్ఓ సూచించారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే CEA Act ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఆకస్మిక



తనిఖీలో PO-CEA డా. వి. సాయి బాబా, PO-PC&PNDT డాక్టర్ శ్రీకళ, PO-NCD డాక్టర్ ఆశ్రిత, SPHO డాక్టర్ ఎస్. సంధ్యారాణి, డాక్టర్ శ్రీలక్షి , డిప్యూటీ డెమోలు పి.శ్రీనివాస్ , ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

- **ముఖ్య అతిథులుగా పాల్గొన్న జి ఎం గోపాల్ రెడ్డి , ఏ జి ఎం బాల పరమేశ్వరావు**

**హైదరాబాద్ / తార్నాక ఆగస్టు 07 వెలుతురు :**

తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల జాతర సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు అమ్మవారు, పోతురాజుల వేషధా రణలో. వచ్చి నృత్య ప్రదర్శన చేసి అందరినీ ఆక ట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు లుగా జి ఎం. గోపాల్ రెడ్డి, ఏ జి ఎం . బాల పరమేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ ఇలాంటి పండుగలు పాఠశాలలో నిర్వహిం చడం ద్వారా విద్యార్థులకు మన తెలంగాణ ఆచార, వ్యవహారాలు, సాంప్రదాయాలు తెలపడమే గాక ఈ బోనాల పండుగను ఎందుకు జరుపుకుంటారో దాని యొక్క విశిష్టత గురించి వివరించి బాల బాలికల్లో మన పండుగలు, సంప్రదాయాల గురించి అవగా హన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమానికి ఈ



చాంప్స్ కో.ఆర్డినేటర్ లక్ష్మీభవాని , ఈ– కిడ్జ్ కో–ఆర్డినేటర్ నూర్ , ఈ చాంప్స్ వి పి. సరిత, ఈ –కిడ్జ్ వి పి షాహీన్ ,పి ఈ టి నరేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# సహకార శాఖలో శ్రీ.కనక దుర్గ దేవి అమ్మవారి బోనాల పండగ ఘనంగా జరిగాయి

**బషీర్ బాగ్ వెలుతురు ఆగస్టు 7:**

సహకార శాఖలో శ్రీ.కనక దుర్గ దేవి అమ్మవారి బోనాల పండగ ఘనంగా .జరిగింది. ఈయొక్క కార్యక్రమం లో ముఖ్య అతిదులుగా సహకార శాఖా కమిషనర్ శ్రీ.R.S. రాహుల్ రాజ్ IAS గారు, మరియు వారి సతీమణి శ్రీమతి శ్రీజ గారు పాల్గొని, కమిషనర్ గారి సతీమణి శ్రీమతి శ్రీజ గారు అమ్మవారి బోనాలు ఎత్తుకొని ఊరేగింపు గా అమ్మవారి ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మాల్లో TGO Central Association అధ్యక్షులు Sri. ఏలూరి శ్రీనివాస్ గారు, ప్రధాన కార్యదర్శి శ్యామ్ గారు, Coop.TGO Central అధ్యక్షులు జగన్ మోహన్ గారు, ప్రధాన కార్యదర్శి Dr.D. భీమ్ రాజ్ గారు, ఎడిషన్ రిజిస్ట్రార్ G. చంద్ర మోహన్ రెడ్డి గారు, Dr.J. ప్రసన్న గారు, Smt.D. రమ దేవి గారు, Sri.M.మద్దిలేటి గారు, సహకార శాఖ అధికారులు, ఉద్యోగులు మరియు TNGOs యూనియన్ Hyd City అధ్యక్షులు Sri.



శ్రీరామ్ గారు, వినోద్, రాము, సాయి, TCCA సెక్రటరీ రాజవర్ధన్ గారు మరియు TNGOs సహకార శాఖ యూనిట్ అధ్యక్షులు శ్రీమతి.V. అంజలి, సెక్రటరీ G.విశాల్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత..

- **అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్..,**
- **ప్రణాళికబద్ధంగా నిధుల కేటాయింపు.. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి**
- **పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్**
- **బీరంగూడ డివిజన్లో 8.55 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం..**

**అమీన్పూర్ వెలుతురు ఆగస్టు 07:**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తెలిపారు. శుక్రవారం బీరంగూడ డివిజన్ పరిధిలోని





వివిధ కాలనీలలో రూ.8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు వారు ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్, నరసింహ గౌడ్ మాట్లాడు తూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకు ని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ ధ్యేయమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను దశల వారీగా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొ న్నారు.అభివృద్ధి పనులు అత్యంత నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యే జీఎంఆర్ ,నరసింహ గౌడ్ కు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, డి ఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు కృష్ణ, మల్లేష్, గోపాల్, బాశెట్టి కృష్ణ, తులసి రెడ్డి, జగదీష్, దాసు, మల్లేష్, శ్రీని వాసరెడ్డి, సునీత, శ్రీకాంత్, గోవింద్, జ్ఞానేశ్వర్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు ,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీఎన్జిఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్లో ఘనంగా బోనాల వేడుకలు

**బషీర్ బాగ్ వెలుతురు ఆగస్టు 7:**

తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బోనాల మహోత్సవాన్ని టీఎన్జిఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన డిపార్ట్మెంట్ కార్యాలయాలలో భక్తిశ్రద్ధలతో బోనాలు ఘనంగా నిర్వహించారు.సమాచార, పౌర సంబంధాలశాఖ,డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్,టెక్నికల్ ఎడ్యుకేషన్,హయ్యర్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పలు శాఖల ఉద్యోగులతో కలసి టీ.ఎన్.జి.ఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్ర దాయాలను పరిరక్షించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు శ్రీ కాటుకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి



సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.కా ర్యక్రమం విజయవంతానికి సహకరించిన సెంట్రల్ యూనియన్ నాయకులకు, యూనిట్ అధ్యక్షులకు, సిటీ కార్యవర్గ సభ్యులకు, ఉద్యోగు లందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బెంగళూరులో ఘనంగా 11వ ఓబీసీ జాతీయ మహాసభ

- **బీసీల హక్కుల సాధనకు ఐక్య ఉద్యమమే మార్గం – వీరమల్ల కార్తీక్ గౌడ్**

**బెంగుళూరు వెలుతురు ఆగస్టు 07:**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి నాయకత్వంలో బెంగళూరులో నిర్వహించిన 11వ ఓబీసీ జాతీయ మహాసభ ఘనంగా జరిగింది. ఈ బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న బీసీల హక్కులు, సమస్యలు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా వంటి కీలక అంశాలపై జాతీయ స్థాయిలో చర్చ జరగడం అభినందనీయమన్నారు.జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి నాయకత్వంలో బీసీల హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమం దేశవ్యాప్తంగా బీసీలను ఐక్యం చేస్తోందన్నారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అధికారంలో సముచిత భాగస్వాములుగా ఎదగాలని ఆయన అన్నారు.ఈ మహాసభకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరై బీసీల సమస్యలు, సామాజిక న్యాయం తదితర అంశాలపై జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేకతగా నిలిచిందన్నారు.బీసీల జనాభా లెక్కలను నిర్వహించి, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వీరమల్ల కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం తెలంగాణ నుంచి కూడా ఐక్యంగా పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ మహాసభలో మునుగోడు నియోజకవర్గ నాయకులు అనిల్, మధు, చరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.బీసీల ఐక్యతే మన బలం – హక్కుల సాధనే మన లక్ష్యం అనే నినాదంతో భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలను చేపడతామని వీరమల్ల కార్తీక్ గౌడ్ తెలిపారు.

# నర్సరీ చెట్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 07:**



బోగారం గ్రామంలో పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనే ఉద్దేశంతో నర్సరీ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మొక్కలను పెంచడం, వాటిని సంరక్షించడం ద్వారా గ్రామాన్ని పచ్చగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్ యాదవ్, వార్డు మెంబర్లు నేరటి మానస సురేష్ యాదవ్, మేడి ఆంజనేయులు, కనుక మల్లేష్, చిరగోని శిల్పా, నవీన్ యాదవ్, వనం అండాలు, యాదగిరి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ. సుధా, సంఘబంధం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గాదె హేమలత, వీవోఏ భోగ సంధ్య, బోగారం పాఠశాల హెడ్మాస్టర్ శ్రీలత, ఉపాధ్యాయులు కే. శేఖర్, ఎం. సదానందం, భార్గవి, డి. శిరీష, కే. భానుప్రియ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు కూనూరు మహేష్ గౌడ్, బైకాని మహేష్ యాదవ్, మేడి కృష్ణ, మేడి ముఖేష్, చింతల సూరమ్మ, మేడి ముత్తమ్మ, శ్యామల, అంజమ్మ, మేడి లక్ష్మమ్మ, భువనగిరి మంగమ్మ, కూనూరు శంకరమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఒక్క మొక్క – ఎన్నో ప్రయోజనాలు మొక్కలు నాటుదా పచ్చదనాన్ని పెంచుదాం. బోగారం గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దుదాం. మన గ్రామం – మన బాధ్యత



**బెంగుళూరు ఆగస్టు 07 (వెలుతురు): బెంగుళూరు లో జరిగిన జాతీయ ఓబీసీ సంఘం మహాసభలో పాల్గొన్న రాష్ట్ర బిసి సంఘం ఉపాధ్యక్షులు అనగంటి క్రిష్ణ**

# శేఖపూర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం

- **తల్లిపాలతో బిడ్డకు కలిగే ప్రయోజనాలను వివరించిన కార్యదర్శి భాగ్యలక్ష్మి....**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని శేఖపూర్ గ్రామంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి భాగ్యలక్ష్మి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంటి బిడ్డకు తల్లిపాలే ఉత్తమమైన తొలి ఆహారమని, ప్రసవం జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రతి తల్లి తప్పనిసరిగా శిశువుకు ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంటి బిడ్డకు తల్లిపాలే ఉత్తమమైన తొలి ఆహారమని, ప్రసవం జరిగిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రతి తల్లి తప్పనిసరిగా శిశువుకు ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలే అందించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్ష నిర్వహించారు. మహిళల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ టీచర్లు లలిత, ఫహేమీద, పుణ్యమ్మలకు పలు సూచనలు చేస్తూ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేలా తల్లిదండ్రులను చైతన్యపరచాలని, కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పుణ్యమ్మ, లలిత, ఫాహేమీద బేగం, హాజీరా బేగం, గర్భిణీలు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



# కేతకి సంగమేశ్వర స్వామి హుండీలో రూ.27.03 లక్షల ఆదాయం

- **52 అమెరికన్ డాలర్లు, పాత కరెన్సీ నోట్లు భక్తుల కానుకలు...**
- **బంగారం, వెండి ఆభరణాలు హుండీలోనే భద్రపరిచిన అధికారులు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**



సంగారెడ్డి జిల్లా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థాన హుండీ లెక్కింపులో భక్తుల సమర్పించిన విభిన్న కానుకలు ఆసక్తికరంగా నిలిచాయి. 69 రోజుల వ్యవధికి సంబంధించిన హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించగా, మొత్తం రూ.27,03,000 ఆదాయం లభించింది.హుండీ లెక్కింపులో నగదు రూపంలో వచ్చిన విరాళాలతో పాటు 52 అమెరికన్ డాలర్ నోట్లు, చినిగిన నోట్లు, చెలామణి నుంచి ఉపసంహరించిన పాత కరెన్సీ నోట్లు కూడా లభించాయి. భక్తులు సమర్పించిన బంగారు, వెండి ఆభరణాలను లెక్కించకుండా ప్రత్యేక భద్రతా చర్యలతో హుండీలోనే భద్రపరిచారు.హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించగా, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# దిడిగి గ్రామంలో ఘనంగా పోచమ్మ అమ్మవారి బోనాలు

- **అన్నదానంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని దిడిగి గ్రామంలో పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. నరసింహారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలతో పాటు సమస్త మానవాళిపై ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు బాగా పండాలని, అన్నదాతలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదంబ సోమశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ మల్లారెడ్డి, డిప్యూటీ సర్పంచ్ సురేష్ కుమార్, జి. రాములు, వీరన్న, టేకూరి రవి, వినోద్, పాండు, నర్సింలు, గోపాల్, ఊరడి నరసింహులు, గ్రామ పెద్దలు, నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్రకు వారసులు.. విద్యలో అగ్రగాములు...

- **కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ కళాశాల విజయ ప్రస్థానం పై ప్రత్యేక కథనం...**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 07:**

తెలంగాణలోని చారిత్రాత్మక మరియు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఒకటైన కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ జూనియర్ కళాశాల విజయగాథ ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం. 1969లో స్థాపించబడిన ఈ కళాశాల, తన సుసంపన్నమైన వారసత్వాన్ని ఆధునిక విద్యా ప్రమాణాలతో మేళవిస్తూ విజయపథంలో సాగుతోంది.ఈ విద్యాసంస్థ కేవలం చదువులకే పరిమితం కాకుండా, దేశానికే గర్వకారణమైన మహనీయులను ఎందరినో ఈ దేశానికి అందించింది. భారత మాజీ ప్రధాని, భారతరత్న పి.వి. నరసింహారావు, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా. సి. నారాయణరెడ్డి (సినారె), ఓపెన్ లెర్నింగ్ పితామహుడు ప్రొ. జి. రాంరెడ్డి, మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి ప్రముఖులు ఈ కళాశాల నుంచి రూపుదిద్దుకున్నవారే.ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ స్థానం సాధించి ఈ కళాశాల మరోసారి తన సత్తా చాటుకుంది. 2026–27 విద్యా సంవత్సరంలో ఈ కళాశాలలో 715 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో 26 మంది విద్యార్థులు 90 శాతానికి పైగా మార్కులు సాధించి అద్భుతం సృష్టించారు.ఈ విజయాల పరంపరలో విద్యార్థులు వ్యక్తిగతంగా కూడా అసాధారణ ప్రతిభ కనబరిచారు. శ్రీరమణి 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మస్రహా మహవీన్ 438/440 మార్కులతో, జహో మహవీన్ 435/440 మార్కులతో ప్రతిభ కనబరిచారు. అలాగే మొహమ్మద్ రాయాన్ దస్తగిర్ 991/1000 మార్కులు సాధించడంతో పాటు, ఏప్‌సెట్‌లో రాష్ట్ర స్థాయిలో 2147వ ర్యాంక్ సాధించి తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకును నమోదు చేశారు.ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఏఈసీ కోర్సులతో పాటు పలు వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, ఆధునిక ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ మరియు కంప్యూటర్ ప్రయోగశాలల ద్వారా సాంకేతిక ఆధారిత బోధనను అందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, ఆచరణాత్మక విద్యను అందిస్తున్నారు. చదువుతో పాటు ఎన్ఎస్ఎస్, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవా దృక్పథాన్ని పెంపొందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు.ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. సత్యవర్ధన్ రావు సమర్థ నాయత్వంలో ఈ కళాశాల విద్య రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది. "చరిత్ర గొప్పదైతే గర్వం కలుగుతుంది... విద్య గొప్పదైతే భవిష్యత్తు వెలుగుతుంది" అనే నానుడికి ఈ కళాశాల అక్షరాలా నిలువెత్తు రూపంగా నిలుస్తోంది.రంగు విశ్వ సాయి,(జూనియర్ లెక్చరర్ ఇన్ మ్యాథమెటిక్స్,,గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఆర్ట్స్ అండ్ కామర్స్, కరీంనగర్.)




# చౌటుప్పల ఆర్డీవో కార్యాలయం , ఎంపీడీవో కార్యాలయం ముట్టడించిన బిజెపి శ్రేణులు

**చౌటుప్పల్ వెలుతురు ఆగస్టు 07:**



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ రూరల్ మరియు నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముట్టడించడం జరిగింది. బిజెపి సర్పంచులుగా మరియు కౌన్సిలర్‌గా గెలిచిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఇవ్వక వివక్ష చూపుచున్న రాజగోపాల్ రెడ్డి నిలదీస్తూ అదేవిధంగా కాంగ్రెస్ గెలిచినటువంటి సర్పంచులకు నిధులు ఇస్తూ వివక్ష చూపుతున్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తేలేక అట్టర్ ఫ్లాప్ అయినా రాజగోపాల్ రెడ్డి గారితో తొత్తులుగా మారిన అధికారులను నిలదీస్తూ ఈరోజు ఆర్డీవో కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఇప్పటికైనా బిజెపి గెలిచినటువంటి సర్పంచులకు నిధులు ఇవ్వాలని ఆర్డీవో కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి దూడల బిక్షం గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు సాగ చంద్రశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి ఓబీసీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీను జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాయకులు రమణగోని శంకరయ్య మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ మాజీ సర్పంచ్ రమణగోని దీపిక రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నారాయణపురం మండల అధ్యక్షులు సూరి రాజు గౌడ్ చౌటుప్పల పుర కౌన్సిలర్లు బుడ్డ సురేష్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య ఆలే శ్రీలత చిరంజీవి సర్పంచులు టేకుల మంజుల నందగిరి వెంకటేశం గౌడ్ తంగళ్ళ వెంకటేశం బోయ మహేంద్ర మని కైరం కొండ స్వప్న అశోక్ ముత్యాల భూపాల్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్ - 2026కు బీసీ గురుకుల విద్యార్థులు గోపిక, సంగీత

- **విద్యార్థులను అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు, కమీషనర్ బాల మాయాదేవి, కార్యదర్శి బడుగు సైదులు**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**

లాక్రోస్ క్రీడాకారుల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ స్థాయిలో మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఈనెల 28 నుండి 30 వరకు జరిగే సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్ – 2026 పోటీలకు బీసీ గురుకుల విద్యార్థులు గోపిక, సంగీత ఎంపిక అయ్యారని బీసీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐ ఎఫ్ ఎస్ గారు తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారులతో పోటీపడి రాష్ట్ర , దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటే పోటీలో బీసీ గురుకుల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రపంచ స్థాయిలో ఈ క్రీడలో భారతదేశ, తెలంగాణ రాష్ట్ర ఉనికిని పెంపొందించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు.పి. గోపిక , సంగీత 5వ తరగతిలో బీసీ గురుకుల పాఠశాలలో చేరి ఇప్పుడు ఇంటర్ చదువుతున్నారని ఆయన పేర్కొన్నారు. కర్నూలు, చెన్నై లో జరిగిన సౌత్ జోన్ ఛాంపియన్ షిప్ పోటీలో బంగారు పతకం, ఆగ్రా, జమ్ముకాశ్మీర్ లో జరిగిన పోటీలో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనబరిచి ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్స్ అంజలి, మమత, శోభ , లాక్రోస్ క్రీడా కోచ్ లు శివకుమార్, ఆకాష్ , ప్రిన్సిపాల్ శ్రీలతలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, కమిషనర్ బాల మాయాదేవి,కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు.



Chirraboina Sangeetha    Pilli Gopika

# మక్తల్‌లో శ్రీ పడమటి అంజనేయ స్వామి గోపురం నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

- గోపుర నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టమైన సూచనలు.
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులు చేపట్టాలని ఆదేశం.
- నిర్మాణ పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచన.

**మక్తల్ వెలుతురు ఆగస్టు 07:**





రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి శుక్రవారం మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయం గోపురం నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణ పనుల పురో గతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. గోపుర నిర్మాణం లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.దేవాలయా లు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రబిందువులని పేర్కొన్న మంత్రి శ్రీహరి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులు చేపట్టాలని సూచిం చారు. నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి నాణ్యతతో పాటు ప్రతి దశలో సాంకేతిక ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

# పోచమ్మ ఉత్సవాల్లో కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ వెలుతురుఆగస్టు 07:**



చింతల్‌లోని సంజీవయ్య నగర్‌లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యుడు విజయ్ గుప్తా, గడ్డం రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు స్వాతి రాజేందర్ రెడ్డి, యాదగిరి, పెంటయ్య ముదిరాజ్, సూరా రవీందర్ గౌడ్, విజయేందర్ గుప్తా, ఉమామహేశ్వర్, కృష్ణమ నాయుడు, ఉమేష్, జానయ్య కృష్ణ కుమార్, సిహెచ్ శ్రీనివాస్ గుప్త, కిరణ్ యాదవ్, నాంపల్లి విజయ్, రాజు గుప్తా, రాజమౌళి, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.లో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఆగస్టు 07:చింతల్‌లోని సంజీవయ్య నగర్‌లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యుడు విజయ్ గుప్తా, గడ్డం రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు స్వాతి రాజేందర్ రెడ్డి, యాదగిరి, పెంటయ్య ముదిరాజ్, సూరా రవీందర్ గౌడ్, విజయేందర్ గుప్తా, ఉమామహేశ్వర్, కృష్ణమ నాయుడు, ఉమేష్, జానయ్య కృష్ణ కుమార్, సిహెచ్ శ్రీనివాస్ గుప్త, కిరణ్ యాదవ్, నాంపల్లి విజయ్, రాజు గుప్తా, రాజమౌళి, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# కఠిన సాధనతో ప్రభుత్వ ఉద్యోగం సాధించొచ్చు: శుక్లవర్ధన్ రెడ్డి

- గణితం, జీకే, కరెంట్ అఫైర్స్‌పై పట్టు పెంచుకోవాలని సూచన...
- ప్రతిరోజూ శారీరక సాధనతో పోలీస్ ఉద్యోగాలకు సిద్ధం కావాలని పిలుపు

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**



ప్రభుత్వ ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. విద్యార్థులు, యువతకు ఉద్యోగ సాధనపై అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గణితం, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, చరిత్ర వంటి అంశాలపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు.ప్రతిరోజూ చదివిన విషయాలను పలుమార్లు పునశ్చరణ చేయడంతో పాటు కనీసం రెండు గంటల పాటు శారీరక సాధన చేయాలని సూచించారు. పోలీస్ నియామకాల్లో నిర్వహించే శారీరక దారుఢ్య పరీక్షలకు అనుగుణంగా రోజు రోజుకు సాధనను పెంచుకుంటూ వ్యక్తిగత షెడ్యూల్ రూపొందించుకోవాలని చెప్పారు.సబ్జెక్టులను కేవలం బట్టీపట్టే విధానంలో కాకుండా వాటిపై అవగాహన పెంపొందించేలా చదవాలని, కఠిన సాధనతో లక్ష్యాన్ని చేరుకోవచ్చని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో అత్యధిక పోలీస్ ఉద్యోగాలు జహీరాబాద్ ప్రాంత యువతకే దక్కేలా ప్రతి ఒక్కరూ పట్టుదలతో శ్రమించాలని శుక్లవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మౌలిక వసతుల కల్పనతో కొంపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు) ఆగస్టు 07:**

శుక్రవారం సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి గా కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ....నిరుపేదలు అధికంగా నివసించే ఈ ఉమామహేశ్వర కాలనీలో గత 12 ఏళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాల పెంపుకై అనేక అభివృద్ధి పనులు చేపట్టాం.మౌలిక వసతుల కల్పనలో భాగంగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతోపాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న రోజుల్లో కూడా ఉమామహేశ్వర కాలనీలో అన్ని మౌలిక వసతులతో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.అంతకముందు బోనాల పండుగను పురస్కరించుకొని ఉమామహేశ్వర కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ లావణ్య, డిఈలు స్వామౌట్, తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవిత శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ



కౌన్సిలర్ వినోద్, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ షేక్ రియాజుద్దీన్, నాయకులు షన్ను, కాలనీ జనరల్ సెక్రెటరీ రాధా, కాలనీవాసులు వెంకటయ్య, రాజిరెడ్డి వెంకటరాజు, మహేష్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

# చైతన్య భారతి హై స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**మన్సూరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**






మన్సూరాబాద్‌లోని కాస్మోటిక్ కాలనీలో ఉన్న చైతన్య భారతి స్కూల్‌లో బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, ఇన్‌చార్జ్ చంద్రిక పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో అందంగా అలంకరించిన బోనాలను తలపై మోసుకొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. విద్యార్థులు పోతురాజు వేషధారణలో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ కలిసి బోనాల ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చి అందరినీ ఆకట్టుకున్నాయి.

# నేతన్న సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం!

- చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వేడుకలు
- ప్రభుత్వం ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లో వస్త్ర ప్రదర్శన

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7**



తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమానికి, ఈ రంగ పునరుజ్జీవనానికి ప్రజా ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయం, చేనేత రంగాలు రెంటికీ ఒకేసారి ప్రాతినిధ్యం వహించే గొప్ప అవకాశాన్ని తనకు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రైతన్నతో పాటు నేతన్నను ఆదుకోవడంలో ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్న కళాకారులను ఆయన అభినందించారు. ప్రజలందరూ పెద్ద సంఖ్యలో వచ్చి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలకు ఆర్థికంగా చేయూత నివ్వాలని పిలుపునిచ్చారు.చేనేత కళ అనేది కేవలం ఒక జీవనోపాధికి సంబంధించిన మార్గం మాత్రమే కాదని, అది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ప్రాచీన వారసత్వానికి ప్రాణస్వరూపమని మంత్రి వ్యాఖ్యానించారు. యుగయుగాలుగా వస్తున్న ఈ అత్యుత్తమ హస్తకళను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కాలక్రమేణా అంతరించిపోతున్న సంప్రదాయ చేనేత పద్ధతులకు ఆధునిక సాంకేతికతను జోడించి పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.తెలంగాణ నేతన్నలు రూపొందించే ఉత్పత్తులు దేశ, విదేశాల్లో తమదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నాయని మంత్రి గుర్తుచేశారు. చేనేత కార్మికుల భద్రత, ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రెండేళ్ల వ్యవధితో నేతన్న పొదుపు పథకం, మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం అందించే 'నేతన్నకు భద్రత' పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వీటితో పాటు రూ.49.27 కోట్లతో చేనేత రుణమాఫీ పూర్తి చేశామని, 'నేతన్న భరోసా' కింద ప్రతి నేత కార్మికుడికి ఏడాదికి రూ.18 వేలు, అనుబంధ కార్మికులకు రూ.6 వేల చొప్పున సహాయం అందించడానికి రూ.15 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.ఈ వేడుకలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ), జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకట్ రమణ, టెస్కో అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అవార్డు గ్రహీతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ మద్దతుతో చేనేత రంగం సరికొత్త విప్లవానికి నాంది పలుకుతుందని సభలో పాల్గొన్న ప్రముఖులు ధీమా వ్యక్తం చేశారు.



# లేబర్ కోడ్స్ రద్దు వరకు క్విట్ ఇండియా స్ఫూర్తితో పోరాటం : సీఐటీయూ

- ఆగస్టు 10 జైల్ భరోను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు...

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 07:**



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేసి, కార్మిక చట్టాలను యథాతథంగా కొనసాగించాలని సీఐటీయూ జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ డిమాండ్ చేశారు. ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు పెద్ద ఎత్తున జైల్ భరో కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. కోట్లాది మంది కార్మికుల ప్రయోజనాలను పక్కనపెట్టి కొద్దిమంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం లేబర్ కోడ్స్ తీసుకురావడం అన్యాయమని విమర్శించారు. కార్మికులతో పాటు రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను కూడా కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపించారు.లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి, కార్మిక హక్కులను పరిరక్షించే చట్టాలను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎం అండ్ ఎం ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నరేష్, నాయకులు శ్రీకాంత్, పులేందర్, సాయి గౌడ్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నలు గుర్తుపెట్టుకొని చీటీలపై రాసిన నిపుణులు

- నీట్ పేపర్ లీక్‌లో సంచలన విషయాలు
- ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ ఛార్జ్‌షీట్
- ఎన్‌టీఏకు చెందిన ముగ్గురు సబ్జెక్టు నిపుణులే లీక్‌కు సూత్రధారులని ఆరోపణ
- దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేసులో ఇప్పటికే 13 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 7:**



దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రశ్నపత్రాల రూపకల్పనలో పాల్గొన్న ఎన్‌టీఏ (ఎన్ టీఏ )కు చెందిన పలువురు సబ్జెక్టు నిపుణులు, మధ్యవర్తులు, కోచింగ్ సెంటర్ల నెట్‌వర్క్ కలిసి వ్యవస్థీకృతంగా పేపర్ లీక్ రాకెట్‌ను నడిపినట్లు సీబీఐ ఆరోపించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ 94 పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఇందులో కెమిస్ట్రీ నిపుణుడు పీవీ కులకర్ణి, బోటనీ నిపుణురాలు మనీషా మాందరే, ఫిజిక్స్ నిపుణురాలు మనీషా హవల్దార్ పేపర్ లీక్‌లో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని వారు ప్రశ్నలను గుర్తుపెట్టుకోవడం, చీటీలపై రాసుకోవడం, సంబంధిత పాఠ్యపుస్తకాలలో పేరాలను గుర్తు పెట్టుకోవడం వంటి పద్ధతులను అనుసరించారని సీబీఐ తెలిపింది. ఆ తర్వాత తమ నెట్‌వర్క్‌లో ఉన్న మధ్యవర్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా ఆ ప్రశ్నలను విద్యార్థులకు చేరవేసినట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొంది. డిజిటల్ ఆధారాలు మిగలకుండా ఉండేందుకే మొబైల్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల బదులు చేతిరాత నోట్స్ పద్ధతిని ఎంచుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.దర్యాప్తులో భాగంగా చేతిరాతతో ఉన్న పలు నోట్స్‌ను సీబీఐ స్వాధీనం చేసుకుంది. అలాగే ఎన్‌టీఏ భద్రతా వ్యవస్థలోని లోపాలను కూడా ఛార్జ్‌షీట్‌లో ప్రస్తావించింది. ప్రశ్నపత్రాల తయారీ జరిగే కీలక ప్రాంతాల్లోకి నిపుణులు ప్రవేశించే సమయంలో, బయటకు వచ్చే సమయంలో ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడం వల్ల ప్రశ్నల గోప్యత దెబ్బతిన్నట్లు పేర్కొంది. కెమిస్ట్రీ నిపుణుడు పీవీ కులకర్ణి మూడు రోజుల వ్యవధిలో మూడు వేర్వేరు సెట్‌లకు చెందిన 135 ప్రశ్నలను అనువదించినట్లు సీబీఐ వెల్లడించింది. ఆర్థిక లాభాలతో పాటు కోచింగ్ సెంటర్ల విజయశాతాన్ని పెంచడమే ఈ కుట్ర వెనుక ప్రధాన ఉద్దేశమని దర్యాప్తు సంస్థ ఆరోపించింది.

# గిరిజన సంక్షేమానికి కేంద్రం మరింత అండగా నిలవాలి

- రూ.70 కోట్ల అదనపు నిధులు, రూ.452.05 కోట్ల పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ బకాయిల విడుదల కోరిన మంత్రి అడ్లూరి
- న్యూఢిల్లీలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువాల్ ఓరాంను కలిసి వినతిపత్రం సమర్పించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

**న్యూఢిల్లీ, వెలుతురు ఆగస్టు 7:**

తెలంగాణ రాష్ట్ర గిరిజనుల సంక్షేమం, విద్యాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు కీలక అంశాలపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ( డిల్లీలో) ఏపీ జితేందర్ రెడ్డితో కలిసిశ్రవారం న్యూఢిల్లీలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ జువాల్ ఓరాంను కలిసి సమగ్ర వినతిపత్రం సమర్పించారు.ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర నిధులను తక్షణమే విడుదల చేయాలని, గిరిజన సంక్షేమ పథకాలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని మంత్రి కేంద్రాన్ని కోరారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి తెలంగాణ రాష్ట్రానికి విడుదల శాఖకు సంబంధించిన పెండింగ్ నిధులను మొత్తం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు . కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో.. మౌలిక సదుపాయాలైన రోడ్లు ఇతర అవసరాల కోసం కేంద్రం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి గిరిజన ప్రాంతాల లో రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాలని కేంద్ర మంత్రి ..అడ్లూరి లక్ష్మణ్ లక్ష్మణ్ గారిని కోరారు.అలాగే హైదరాబాదులో గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని హైద్రాబాద్ లో ఏర్పాటు చేస్తానని అడ్డూరి లక్ష్మణ్ కోరగా కేంద్రమంత్రి తప్పకుండా హాజరవుతానని తెలిపారు.





**మంత్రి అడ్లూరి కేంద్ర మంత్రి కి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్న ప్రధాన అంశాలు**

**ఆర్టికల్–275(1) కింద అదనంగా రూ.70 కోట్ల నిధులు**

ఆర్టికల్–275(1) కింద 2024–25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రూ.98.37 కోట్లు మంజూరయ్యాయని, అయితే 2025–26లో రూ.35.26 కోట్లు, 2026–27లో రూ.32.10 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని మంత్రి వివరించారు. గతంతో పోలిస్తే నిధులు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా రూ.70 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

**ప్రధాన్ మంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన (PMAAGY) నిధుల విడుదల**

గిరిజనులు అధికంగా నివసించే 428 గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అమలవుతున్న PMAAGY పథకం కింద మిగిలిన రూ.11.77 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తికావడానికి ఈ నిధులు అత్యంత అవసరమని వివరించారు.

**పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు రూ.452.05 కోట్ల విడుదల**


గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా 2024–25, 2025–26 బకాయిలతో పాటు 2026–27 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదనల మేరకు రూ.452.05 కోట్ల కేంద్ర వాటాను (Second Mother Sanction) అత్యవసరంగా విడుదల చేయాలని మంత్రి కోరారు. నిధుల విడుదలలో జాప్యం వల్ల వేలాది మంది గిరిజన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గిరిజన ప్రాంతాల్లో విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాల విస్తరణకు ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.తెలంగాణ అభివృద్ధికి అవసరమైన కేంద్ర సహాయాన్ని సానుకూలంగా పరిశీలించి పెండింగ్‌లో ఉన్న నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువాల్ ఓరాంను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# శిక్షలు వేస్తే జీవితాంతం జైలే

- ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానియాకు హైకోర్టు హెచ్చరిక
- కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు ఎదుట హాజరైన అధికారి

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

సీనియర్ ఐఏఎస్ అధికారి సందీప్ కుమార్ సుల్తానియాపై నమోదైన కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో విచారణకు హాజరుకాకపోవడంతో ఆయనపై జారీ చేసిన బెయిలబుల్ వారెంట్ నేపథ్యంలో శుక్రవారం సుల్తానియా స్వయంగా హైకోర్టులో హాజరయ్యారు. విచారణ సందర్భంగా జస్టిస్ నగేష్ భీమపాక మాట్లాడుతూ.. అధికారులను హైకోర్టుకు పిలిపించడం తమకూ ఇబ్బందికరంగానే ఉంటుందని అన్నారు. అయితే, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన సమయంలో సందీప్ కుమార్ సుల్తానియాపై అనేక కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వాటన్నింటిలోనూ శిక్షలు విధిస్తే జీవితాంతం జైలులోనే ఉండాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వ నిర్ణయాలు, అమలు లోపాల వల్లే అధికారులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎదుర్కోవాల్సి వస్తోందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. రైతుబంధు వంటి సంక్షేమ పథకాలు మంచి ఉద్దేశంతో అమలు చేస్తున్నప్పటికీ, కోటీశ్వరులు సహా అనర్హులు కూడా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల



ప్రయోజనాలు అర్హులకే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా కోర్టుకు వివరణ ఇస్తూ.. కంటోన్మెంట్ బోర్డుకు చెల్లించాల్సిన బకాయిల్లో ఇప్పటికే రూ.25 కోట్లు విడుదల చేశామని తెలిపారు. మిగిలిన మొత్తాన్ని కూడా విడతల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ వివరణను నమోదు చేసిన హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన స్టాంప్ డ్యూటీ సర్‌చార్జీ బకాయిల్లో సుమారు రూ.33 కోట్లు చెల్లించలేదని ఆరోపిస్తూ కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామకృష్ణ హైకోర్టులో సందీప్ కుమార్ సుల్తానియాపై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి
- పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభం
- నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం
- రూ.5 లక్షల బీమాతో 'నేతన్నకు భద్రత' పథకం అమలు

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత రంగ అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఆయన పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన 100కు పైగా చేనేత స్టాల్స్‌ను ప్రారంభించారు. ఆగస్టు 7 నుంచి 16వ తేదీ వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని మంత్రి చెప్పారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు చేనేత ప్రతీక అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేత ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు.




చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (IIHT) ద్వారా యువతకు ఆధునిక చేనేత నైపుణ్యాలపై శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని మంత్రి వెల్లడించారు. 'నేతన్న భరోసా' పథకం కింద ప్రతి ఏడాది రూ.18 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించినట్లు వివరించారు.చేనేత రుణమాఫీ కోసం రూ.49.27 కోట్లు విడుదల చేశామని, మొత్తం చేనేత రంగ అభివృద్ధికి ఇప్పటివరకు రూ.980 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3,096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా జరుగుతోందని చెప్పారు.పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతన్నకు ఇచ్చే ప్రాధాన్యమే నేతన్నకూ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, చేనేత రంగ పునరుద్ధరణకు కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# ప్రాజెక్టులకు పెరిగిన వరద

- ఎగువ నుంచి కృష్ణా, గోదావరి నదుల్లోకి నీరు
- పూర్తిస్థాయిలో నిండిన జూరాల ప్రాజెక్టు
- 28 గేట్లు ఎత్తి దిగువకు భారీగా నీటి విడుదల

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

తెలంగాణ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఈ ఏడాది తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. అంతర్జాతీయంగా కనిపిస్తున్న ఎల్‌నినో ప్రభావం వల్ల విస్తారంగా వర్షాలు కురవక అనేక జిల్లాలు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల రాష్ట్రంలోని ప్రధాన నీటి ప్రాజెక్టులు, జలాశయాల్లో నీటి మట్టాలు అత్యంత వేగంగా పడిపోయి డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకున్నాయి. రాబోయే రెండు నెలల్లో కూడా లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఇటీవల పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన కుండపోత వర్షాల కారణంగా కృష్ణా మరియు గోదావరి నదుల్లో వరద ఉధృతి ఒక్కసారిగా పెరిగింది. ఎగువ నుంచి వస్తున్న భారీ వరదతో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జీవం వచ్చినట్లయింది. ముఖ్యంగా కృష్ణా పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్షణం క్షణానికి పెరుగుతోంది.మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి పోటెత్తుతోంది. గత కొద్ది రోజులుగా ఇన్‌ఫ్లో నిలకడగా పెరుగుతుండటంతో జూరాల జలాశయం ఇప్పటికే పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంది. దీంతో అప్రమత్తమైన జలవనరుల శాఖ అధికారులు ప్రాజెక్టు భద్రత దృష్ట్యా గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 2,23,301 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అధికారులు 28 క్రస్ట్ గేట్లను పైకి ఎత్తి దాదాపు 1.88 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీనికి అదనంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా మరో 28,156 క్యూసెక్కుల నీరు కృష్ణా ప్రధాన నదిలోకి ప్రవహిస్తోంది. జూరాల పూర్తి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 8.22 టీఎంసీల వద్ద నీటిని నిల్వ ఉంచారు.జూరాల నుంచి విడుదలవుతున్న నికరమైన వరద నీరంతా దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి వేగంగా చేరుతోంది. శుక్రవారం ఉదయానికి శ్రీశైలం ప్రాజెక్టులో నీటి నిల్వలు 155.26 టీఎంసీలకు చేరుకున్నాయి. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా, పూర్తి నీటిమట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం రిజర్వాయర్‌లో



873.199 అడుగుల మేర నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం శ్రీశైలంలోకి 2,02,355 క్యూసెక్కుల వరద వస్తుండగా, ఔట్ ఫ్లో 8,700 క్యూసెక్కులుగా నమోదు చేశారు. ఎగువ నుంచి మరో రెండు మూడు రోజుల పాటు ఇదే రీతిలో వరద కొనసాగితే శ్రీశైలం ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు.శ్రీశైలానికి వరద పోటెత్తుతున్నప్పటికీ, దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి మాత్రం ఇంకా వరద ప్రవాహం ప్రారంభం కాలేదు. నాగార్జునసాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా, ప్రస్తుతం శుక్రవారం నాటికి కేవలం 137.864 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 513.599 అడుగుల వద్ద నీరు ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తేనే నాగార్జునసాగర్ జలకళను సంతరించుకుంటుంది. ఇది ఎగువ ప్రాంతాల్లో కురిసే వర్షాలు మరియు కృష్ణా బేసిన్ ఆధారంగా సాధ్యమవుతుందని జలవనరుల అధికారులు భావిస్తున్నారు.మరోవైపు, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలతో పాటు ఉత్తర తెలంగాణలోని సరిహద్దు జిల్లాల్లో కురిసిన వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. గోదావరి బేసిన్‌లోని శ్రీరాంసాగర్ మినహా మిగిలిన అన్ని ప్రధాన ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటి మట్టాలకు చేరుకున్నాయి. పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 20.783 టీఎంసీలు కాగా, ప్రస్తుతం జలాశయంలో 17.36 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 485.56 అడుగులకు గాను ప్రస్తుతం 482.21 అడుగుల వద్ద ఉంది. ఈ ప్రాజెక్టులోకి 11,567 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, ఔట్‌ఫ్లో 13,118 క్యూసెక్కులుగా నమోదు చేశారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా ఎగువ ప్రాంతాల నుంచి స్థిరంగా వరద వచ్చి చేరుతోంది. ఈ రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 39.188 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

# కాంట్రాక్టర్లను వేధించవద్దు

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 7:**

తెలంగాణ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు అవసరమైన ఇసుక, గ్రావెల్, మెటల్ వంటి నిర్మాణ సామగ్రి అనుమతుల వ్యవహారంలో గనుల శాఖ అధికారులు వారిని వేధించవద్దని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చిన్న తరహా కాంట్రాక్టర్లను నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. సచివాలయంలో మైన్స్ మరియు జియాలజీ శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామితో కలిసి శుక్రవారం రోడ్డు కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఇరువురు మంత్రులు ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ (హ్యామ్ రోడ్లు) బి.వి. రావు మరియు మైనింగ్ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల్లో తాము ఎదుర్కొంటున్న ఆటంకాలు, మైనింగ్ శాఖ అధికారుల తీరు వల్ల కలుగుతున్న ఇబ్బందులను కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. సేకరించిన మెటీరియల్ విలువ కంటే పదింతలు అదనంగా జరిమానాలు విధించడం ఏమాత్రం సమంజసం కాదని మంత్రులు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..



రహదారుల నిర్మాణానికి ఇసుక, మట్టి, గ్రావెల్, మెటల్ వంటివి అత్యంత కీలకమైనవని స్పష్టం చేశారు. ఒకవైపు అక్రమంగా మైనింగ్ నిర్వహించే వారిపై చర్యలు తీసుకోకుండా వదిలేస్తూ, మరోవైపు నియమ నిబంధనలకు లోబడి పనులు చేసే చిన్న మరియు నిజాయితీ గల కాంట్రాక్టర్లపై కఠినంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. చిన్న కాంట్రాక్టర్లపై గనుల శాఖ అధికారులు అనవసరంగా ఒత్తిడి తీసుకురావడం వల్ల పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆయన తెలిపారు.కేవలం రూ.5 కోట్ల విలువైన అంశానికి సంబంధించి ఏకంగా రూ.54 కోట్ల వరకు భారీ పెనాల్టీలు విధించడం అత్యంత దారుణమైన విషయమని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం చెల్లించాల్సిన రుసుములను కాంట్రాక్టర్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారని వివరించారు. కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడానికి దారితీసిన పరిస్థితులకు బాధ్యులైన అధికారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆయన విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో నాణ్యమైన, నమూనా రహదారులను నిర్మించాలనే ఆశయంతో తెలంగాణ ప్రభుత్వం 'హైబ్రిడ్ యాన్యుటీ మోడల్' కింద రోడ్ల నిర్మాణ పనులను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంత్రి ఆర్ అండ్ బి తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో ఆర్భాటంగా, ఆశయాలతో ఈ హ్యామ్ రోడ్ల పనులను ప్రారంభించామని చెప్పారు. 2028 ఆగస్టు నాటికి రాష్ట్రవ్యాప్తంగా నిర్దేశించుకున్న అన్ని రహదారి పనులను పురోగతిలోకి తెచ్చి పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోమటిరెడ్డి పునరుద్ఘాటించారు.ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తులపై మరియు కాంట్రాక్టర్లు లేవనెత్తిన ప్రతి అంశంపై గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు. గనుల శాఖ అధికారులు కాంట్రాక్టర్ల పట్ల సానుకూల ధోరణితో వ్యవహరించాలని, అనుమతుల ప్రక్రియను సరళతరం చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం మరియు కాంట్రాక్టర్ల మధ్య సమన్వయం ఉంటేనే మౌలిక వసతుల కల్పన వేగవంతమవుతుందని మంత్రులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశం ద్వారా రోడ్డు నిర్మాణ పనుల్లో ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని కాంట్రాక్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి కావడం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. అధికారుల సమన్వయంతో పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com